www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 262 మంగళవారం, జూన్ 03, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం



- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్2:తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే

వివరాలు 2లో

## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు



న్యూఢిల్లీ,జూన్ 02: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా

## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

### - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్




హైదరాబాద్,జూన్2: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరో వైపు, ఇవాళ తెలంగాణ భవన్‌లో

## అభివృద్ధిలో కెసిఆర్..

# అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్



హైదరాబాద్,జూన్2: అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ. 21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తాన న్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు

వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

### - హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

హైదరాబాద్,జూన్2: బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో

వివరాలు 2లో

## హరీష్ రావును కలవాల్సిన

# అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



హైదరాబాద్,జూన్2: బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఏపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే..



వివరాలు 2లో

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి




జనగామ,జూన్2: ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నా మన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో

## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,జూన్2: హైదరాబాద్ లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హస్సెట్ దేరేజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్దా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్ల జో అచ్చిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు-సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు-తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామా లను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం


(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికా సం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చా యన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొ ద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ధి జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయా లు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబో యే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్

/హైదరాబాద్,జూన్2: తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ



నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్దాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వ హించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్ప గించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావే శంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభి యోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పా లన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వ రం అయిందని అంటూ ఎద్దేవా చేశారు.హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సెటైర్లు వేస్తూ - 'నాలు గు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ- చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈటెల బిజెపిలో ఉన్నట్లు పార్టీ నాయకులే గుర్తించరు

### • ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూన్2: మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఇంటి లోపల ఈటల రాజేందర్ రెడ్డి అని.. గేటు- బయటకు రాగానే ఓబీసీ నాయకుడు అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టానని ఈటల రాజేందర్ చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆయన 24 గంటలు బీఆర్ఎస్ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. ఈటల రాజేందర్ బీజేపీలో ఉన్న విషయం ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కన్ఫ్యూజ్ పొలిటీ-షన్ ఈటల రాజేందర్ అని ఆయన అభివర్ణించారు. లెఫ్ట్ వింగ్‌లో ఉన్న ఈటల రాజేందర్.. పార్టీ అధ్యక్ష పదవి కోసం రైట్ వింగ్‌లోకి వెళ్లారని గుర్తు చేశారు. ఏ పదవి రాకపోవడంతో.. తమ పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలను విమర్శించ వద్దని ఈ సందర్భంగా ఈటలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి అయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.. బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అంటున్నారని.. కానీ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. నాడు సోనియాగాంధీ ఈ రాష్ట్రం ఇవ్వబట్టే నేడు ఆవిర్భావ సభలు జరుగుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంగ్లాడ్ మిస్ మ్యాగీని సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇబ్బంది పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు అంటు-న్నారని చెప్పారు. మీ వద్ద వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వాన్ని బద్నం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా మాట్లాడించారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఆమె కుటు-ంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆమె ఇంగ్లాడ్ వెళ్ల వలసి వచ్చిందని చెబుతున్నారన్నారు. దేశంలోనే కేసీఆర్ త్యాగాలు చేసిన నేతగా హరీశ్ రావు అభివర్ణిస్తున్నారని చెప్పారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని అధికారాన్ని పదేళ్లు అనుభవించారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. అధికారుల లిస్ట్.. రెడ్ బుక్‌లో నమోదు చేస్తానని హరీష్ రావు అంటు-న్నాడన్నారు. అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్ అని విమర్శించారు. సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఎక్కడ నుంచి అయినా సమీక్ష చేస్తారని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు అడవుల్లోనైన ఆయన సమీక్ష చేస్తారన్నారు. మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాడు. కానీ గత పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికి పోతుందన్నారు. అమెరికాలో నల్ల

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె-క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్న ట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరా టం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మి దిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందు తుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమ ర్శిస్తారు. ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారం లోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### • అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట,జూన్2: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి,

# అక్రమ నిర్మాణాలు – అధికారులకు లంచాలు..!

## సెక్షన్ 26 డిప్యూటీ కమిషనర్ కి వాట ఎంత.! టౌన్ ప్లానింగ్ ఏసీపీకి ఎంత.!





**కుత్బుల్లాపూర్ : జూన్ 2 (పీపుల్స్ న్యూస్)**
అక్రమ నిర్మాణాలు దగ్గర అధికారులు అడ్డగోలు వసూలు చేస్తున్నారా...! అక్రమ నిర్మాణాలను మద్దతు ఇస్తూ ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్నారా..! డిప్యూటీ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ ఏసిపికి వాటాలు అందుతున్నాయా, అక్రమ కట్టడాలను కట్టడి చేయడంలో అందుకే వెనకడుగునా..! అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని ఆకాశాన్నంటుతున్న అక్రమ నిర్మాణాలను చూస్తే అవినీతి అధికారుల బాగోతం ఇట్టే అర్థమవుతుందని స్థానిక ప్రజల పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలను కట్టడం చేయాల్సిన అధికారులే.. అడ్డగోలుగా ఆస్తులు సంపాదిస్తున్నారని విమర్శలు మూటగట్టుకుంటున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్కిల్ 26 డిప్యూటీ కమిషనర్ , పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు ఎదుర్కొంటున్నారు.

**ఒక్కో అంతస్తుకు.. ఒక్కో లెక్కా.!**
ఇంటి యజమానులు, భవన నిర్మాణ బిల్డర్లు వారి స్థలాల్లో నిర్మాణాలను ఏర్పాటు చేసుకునేందుకు టౌన్ ప్లానింగ్ లో అనుమతులు కోసమని అధికారులను సంప్రదింపులు చేస్తుండగా వారికి టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డగోలు సలహాలు ఇస్తూ.. అంతస్తులు పెంచుకునేలా మద్దతు తెలుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కోవలోకి చెందినదే గాజులరామారం మైసూర్ బేకరీ ఎదురుగా నిర్మిస్తున్న ఓ అక్రమ నిర్మాణం ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుంది. ఎలాంటి అనుమతి లేకుండా భారీ సెల్లార్ తో పాటు అనుమతికి మించి మరో రెండు అంతస్తులు నిర్మిస్తున్నారు. వాస్తవానికి %+%౦2 నిర్మాణ అనుమతులు ఉండగా.. వారు మాత్రం %+%౦4 నిర్మాణం చేస్తూ మొదటి అంతస్తును పూర్తి కమర్షియల్ స్పేస్ గా నిర్మాణం చేపడుతున్నారు. రానున్న రోజుల్లో కమర్షియల్ టాక్స్ నుండి తప్పించుకునేందుకు సదరు నిర్మాణదారుడు పట్టణ ప్రణాళిక విభాగం నుండి రెసిడెన్షియల్ అనుమతులు కోసం అనుమతులు తీసుకొని ప్రస్తుతం పూర్తి కమర్షియల్ గా నిర్మాణం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అక్రమ నిర్మాణం పై అధికారులు చర్యలు తీసుకోకపోగా... అటువైపు వెళ్లేందుకు కూడా వెనకడుగు వేస్తున్నారని చర్చ స్థానిక ప్రజలలో ఉంది.

**అందరూ నిర్మిస్తున్నారు.. మేం కూడా నిర్మిస్తున్నాం.!**
గాజులరామారం లో వందల సంఖ్యలో అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని, తాము కూడా నిర్మిస్తే తప్పేమిటని నిర్మాణదారుడు సవాల్ విసురుతున్నాడు. దీని వెనుక అధికారులకు భారీ స్థాయిలో లంచాలు ముట్టినట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయని ప్రజల విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే తాము అధికారులను మేనేజ్ చేశామని, ఇక తమకు ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం ఏమీ లేదంటూ స్నేహితుల వద్ద ప్రగల్భాలు పలుకుతున్నారు. అక్రమ నిర్మాణాన్ని తనిఖీలు నిర్వహించి నోటీసులు ఇవ్వాల్సిన అధికారులు నోట్ల కట్టలు తీసుకొని మాకేం అవసరం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నట్టు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సర్కిల్ 26 టౌన్ ప్లానింగ్ అధికారులు గాజులరామారం మైసూర్ బేకరీ ఎదురుగా ఉన్న అక్రమ నిర్మాణం పై తనిఖీలు చేసి నిర్మాణం పరిచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మంగళవారం,
జూన్ 03, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది ఆత్మ బలిదానాల ఫలితం

### తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, జూన్ 02, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది ఆత్మ బలిదానాల ఫలితమని జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాష్ట్రం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమం కోసం తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ గా ఉండి, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ స్థాపించి ఓయూ జేఏసీ తో కలసి, మా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ , ఉద్యమ నిర్మాత తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం సార్ తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటుగా సిద్దిపేట, సిరిసిల్ల ప్రాంతంలో తాము డిప్లొమాలో చదువుతున్నప్పుడు ఉద్యమం కోసం విద్యార్థులందరం ఉవ్వెత్తున ఎగిసి పోరాటం చేశామని, మానుకోట రైల్ రోకో, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, జాతీయ రహదారులపై వంటావార్పు లాంటి కార్యక్రమాలతో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పది వసంతాలు పూర్తిచేసుకుని పదకొండవ వసంతంలో అడుగుపెట్టడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం కొట్లాడిన విద్యార్థులకు వారు కోరుకున్నట్టుగా నియామకాలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలానే ఉండేలా ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అడ్డగుట్ట : జూన్ 02, (పీపుల్స్ న్యూస్ )** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట బస్టాప్ వద్ద స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఘనంగా ఆలపించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలకు ప్రస్తుతం అవి లేకుండా పోయాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు,మనోహర్, శ్రీనివాస్ గౌడ్,దాసరి శ్రీనివాస్ ,వసంత,అమర్, మహమ్మద్, ఎల్లయ్య, మోహన్, పొన్నాల రాజు, దేవయ్య, నర్సింగ్, అయోధ్య,అల్లా బక్షీ, మహేందర్ , రామప్ప, కుమార్,రామస్వామి, మహేశ్వరి,వసంత,భాగ్య,సుజాత, రజిని, చిన్న, పాల్గొన్నారు.

# దేశంలో మెట్రోపాలిటన్ సంస్కృతి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### రాచకొండ సిపి సుధీర్ బాబు




**రాచకొండ : క్రైమ్ బ్యూరో,జూన్ 2 (పీపుల్స్ న్యూస్ )** దేశంలో మెట్రోపాలిటన్ సంస్కృతి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అంబర్పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ.. పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి ఐదు వందల సంవత్సరాల చరిత్ర ఉందని, అన్ని మతాలు, వర్గాల వారిని ఏకం చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుందని అని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు అత్యధిక ప్రోత్సాహం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ , డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, డీసీపీ కార్ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

# 7 కోట్లతో అమెరికాలో సెటిల్డ్ ఈ వీసా కోసం భారతీయ విద్యార్థుల చూపు

**అమెరికా:**అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులు ఇటీవల కాలంలో అనేక అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. స్టూడెంట్ వీసా విధానాలలో గందరగోళం, వీసా అపాయింట్‌మెంట్‌ల ఆలస్యం, సరిహద్దుల వద్ద తనిఖీలు, %బాజుఎ×బా% సాంకేతిక లోపాలు వంటి సమస్యలు విద్యార్థులలో భయాన్ని పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ విద్యార్థులు తమ భవిష్యత్తును సురక్షితం చేసుకునేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగా, ఇన్వెస్టర్ వీసా ఒక ఆకర్షణీయమైన ఎంపికగా మారుతోంది.ఇన్వెస్టర్ వీసా అనేది అమెరికాలో శాశ్వత నివాస హక్కులు (గ్రీన్ కార్డ్) పొందేందుకు వీలు కల్పించే ఒక పెట్టుబడి ఆధారిత వీసా. ఈ వీసా కోసం సుమారు (సుమారు రూ. 7 కోట్లు) పెట్టుబడి అవసరం అవుతుంది. ఈ పెట్టుబడి ద్వారా అమెరికాలో ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించడం ఈ వీసా ముఖ్య ఉద్దేశ్యం. అధిక పెట్టుబడి అవసరమైనప్పటికీ, ఇది గ్రీన్ కార్డ్‌కు నేరుగా మార్గం కావడంతో పాటు, ప్రాసెసింగ్ సమయం కూడా 3 నెలల్లో వేగవంతంగా పూర్తవుతుంది. ఇటీవలి నెలల్లో భారతీయ దరఖాస్తుల్లో 100% కంటే ఎక్కువ పెరుగుదల కనిపించింది. గతంలో ప్రధానంగా వీసాపై ఉన్న వృత్తిపరులువైపు మొగ్గు చూపేవారు. అయితే ఇప్పుడు వీసాపై ఉన్న విద్యార్థులే దరఖాస్తుల్లో ముందున్నారు. ముఖ్యంగా




టెక్నాలజీ, ఫైనాన్స్, బయోటెక్ వంటి హై-డిమాండ్ రంగాలలో ఉన్న విద్యార్థులు ఈ వీసాను ప్రాధాన్యత ఇస్తున్నారు. అమెరికాలో తమ విద్యను పూర్తి చేసిన తర్వాత స్థిరపడాలని భావిస్తున్న వారికి ఈ వీసా ఒక భద్రతా కవచంగా మారుతోంది. వీసా ఇది అమెరికాలో శాశ్వత నివాసం పొందేందుకు ఒక స్పష్టమైన మరియు వేగవంతమైన మార్గం. సాధారణంగా 3 నెలలలో ప్రాసెసింగ్ పూర్తి అవుతుంది, ఇది ఇతర వీసా మార్గాలతో పోలిస్తే చాలా వేగవంతమైనది. ఒకసారి గ్రీన్ కార్డ్ లభించిన తర్వాత, విద్యార్థులు చట్టబద్ధంగా అమెరికాలో నివసించడానికి, పని చేయడానికి మరియు చదువుకోవడానికి అనుమతి పొందుతారు. అమెరికా వీసా చట్టాలలో మార్పులు వచ్చినా లేదా ఇతర అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినా, ద్వారా పొందిన గ్రీన్ కార్డ్ విద్యార్థులకు భద్రతను అందిస్తుంది.-వీసా చట్టాలలో మార్పులపై భయం,ట్రంప్ పాలన సమయంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు, ఇటీవల హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో చోటుచేసుకున్న అంతర్జాతీయ విద్యార్థుల సమస్యలు ఇతర యూనివర్సిటీలకు కూడా ప్రభావం చూపుతున్నాయి. దీని వలన విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళనకు లోనవుతున్నారు. ఇటువంటి భయాలు వీసా వైపు వారిని మరింతగా నడిపిస్తున్నాయి.వీసాల కోసం భారతీయులకు సంవత్సరానికి కేవలం 700 వీసాలు మాత్రమే కేటాయించబడతాయి. ఈ పరిమిత కోటా కారణంగా, నిధులు ఉండటమే కాకుండా, సమయపాలన, శ్రద్ధ కూడా ఎంతో అవసరం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు తక్షణమే దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించడం మంచిది. వీసా కేవలం ఒక వీసా మాత్రమే కాదు, తమ పిల్లల భవిష్యత్తును భద్రపరచాలనుకునే కుటుంబాలకు ఒక మానసిక ఆరామాన్ని కలిగించే ఎంపిక. ఇది విద్యార్థులకు అమెరికాలో స్థిరమైన జీవితానికి దారితీసే మార్గంగా మారుతోంది. ఈ పెట్టుబడి కేవలం ఆర్థిక లాభం కోసం కాకుండా, భవిష్యత్తు భద్రత , స్థిరత్వం కోసం చేసే ఒక ముఖ్యమైన నిర్ణయంగా పరిగణించబడుతుంది.


# ఆసుపత్రిలో దారుణం..మొబైల్ మాట్లాడుతూ పసికందు వేలు కట్ చేసిన నర్స్



**కర్ణాటక:**కర్ణాటకలోని వెల్లూరులో ఓ షాకింగ్ సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్కడి ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో నర్స్ నిర్లక్ష్యం వల్ల ఒక నవజాత శిశువు వేలు కట్ అయిపోయింది. ఆమె ఫోన్‌లో మాట్లాడుతూ పని చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. టేప్‌ను కత్తిరించాల్సింది పోయి, నర్సు పొరపాటున పసికందు వేలునే కత్తిరించిందని చెబుతున్నారు.. ఈ సంఘటన తర్వాత, శిశువు తండ్రిని దాదాపు గంటన్నర పాటు బిడ్డను కలవడానికి కూడా అనుమతించలేదు.ఈ దారుణమైన ఘటన మే 24న ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. మల్లిపాళయం నివాసి విమల్ రాజ్ తన భార్య నివేదను ప్రసవం కోసం ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో నివేద ఒక పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, బిడ్డ కొంచెం బలహీనంగా ఉండటం, శరీరంలో షుగర్ లెవల్ తక్కువగా ఉండడంతో డాక్టర్లు గ్లూకోజ్ ఎక్కించమని చెప్పారు. ఒక నర్సు ఆ నవజాత శిశువుకు గ్లూకోజ్ ఎక్కిస్తోంది.గ్లూకోజ్ ఎక్కిస్తున్న సమయంలో, నర్సు నవజాత శిశువు చేతి నుంచి సూదిని తీస్తోంది. ఆ సూదిపై అంటించిన టేప్‌ను తొలగించడానికి నర్సు కత్తెరను ఉపయోగిస్తోంది. సరిగ్గా అదే సమయంలో.. టేప్‌ను కత్తిరించాల్సిన బదులు, పొరపాటున బిడ్డ వేలునే కట్ చేసింది. ఈ సంఘటన జరిగినప్పుడు నర్సు ఫోన్‌లో మాట్లాడుతూ.. ఆమె దృష్టి ఆ ఫోన్‌పైనే ఉందని తండ్రి విమల్ రాజ్ ఆరోపించాడు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే టేప్ బదులు బిడ్డ వేలు కోసిందని ఆయన అంటున్నారు.బాధిత తండ్రి విమల్ రాజ్ మరో తీవ్రమైన ఆరోపణ చేశారు. బిడ్డకు ప్రమాదం జరిగిన తర్వాత, అతనిని దాదాపు గంటన్నర పాటు బిడ్డను కలవడానికి అనుమతించలేదని, బిడ్డను చూడకుండా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. ఆ తర్వాత, మెరుగైన చికిత్స కోసం బిడ్డను చెన్నైలోని స్టాన్లీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బిడ్డకు చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం బిడ్డ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని చెబుతున్నారు.ఈ ఘటన తర్వాత ఆసుపత్రిలో తీవ్ర కలకలం రేగింది. ఈ విషయం వెల్లూర్ జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి దృష్టికి వెళ్ళింది. ఆమె ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. నర్సు దోషిగా తేలితే, ఫోన్‌లో మాట్లాడిన విషయం నిజమని రుజువైతే, ఆ నర్సుపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అంతేకాకుండా, గ్లూకోజ్ సూదిని తీయడానికి కత్తెర అవసరం లేదని, ఆ పనిని చేతితో కూడా చేయవచ్చని ఆమె స్పష్టం చేశారు.

# రష్యాపై డ్రోన్ దాడికి పేరు పెట్టిన జెలెన్ స్కీ ఆసక్తికర వ్యాఖ్యలు

**రష్యా :**రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో ఆదివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ తన డ్రోన్ లతో పెద్ద ఎత్తున దాడులకు తెగబడింది. దీంతో.. ఇంత భారీ మొత్తంలో ఉక్రెయిన్ దాడులకు పాల్పడటం ఇదే తొలిసారని అంటున్నారు. తాజాగా ఈ దాడులపై జెలెన్ స్కీ స్పందించారు. అవును... ఆదివారం ఇర్కుట్స్ ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో దాదాపు 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క్ ప్రాంతంలోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని అటు రష్యన్ అధికారులు ధృవీకరించారు. ఈ సమయంలో తన సైన్యాన్ని కొనియాడుతూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్పందించారు.ఇందులో భాగంగా... రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని జెలెన్ స్కీ కొనియాడారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన... తమ సాయుధ దళాలు



అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయని అన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి "స్పైడర్ వెబ్" గా పేరుపెట్టినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా స్పందించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ.. ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారని.. ఇది పూర్తిగా శత్రు భూభాగంగలో లక్ష్యాలపై జరిగిందని.. ఉక్రెయిన్ పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మరీ ధ్వంసం చేశామని తెలిపారు.ఈ నేపథ్యంలోనే.. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టమని, వారికి ఇలా జరగాల్సిందే అని చెప్పిన జెలెన్ స్కీ.. ఈ సందర్భంగా ఉక్రెయిన్ కు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇక... ఈ దాడులపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతుంది.ఈ తాజా పరిణా మాల నేపథ్యంలో ఉక్రెయిన్ తో చర్చలకు రష్యా పిలుపు నిచ్చింది. ఈ మేరకు ఇస్తాంబుల్ లో సోమవారం ఇరుదేశాల నేతలు సమావేశమవ్వాలని కోరింది. దీంతో.. ఈ ప్రతిపా దనలకు ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ సందర్భంగా స్పంది ంచిన ప్రెసిడెంట్ జెలెన్ స్కీ.. మంత్రి రుస్టెమ్ నేతృత్వంలోని బృందం ఇస్తాంబుల్ కు చేరుకుంటుందని తెలిపారు.

# రేషన్ పై ఏపీ పద్దతిని ఫాలో అవ్వండి రేవంత్



**అమరావతి:**సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా.. వాటి ప్రయోజనాన్ని వారికి అందేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత. అందుకు భిన్నంగా వందలాది కోట్ల రూపాయిలు ఖర్చు చేసినా.. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆ ప్రయోజనం అందని పరిస్థితి ఉంటే.. దాని కారణంగా ప్రభుత్వానికి ఎలాంటి మైలేజ్ ఉండదు. అంతేకాదు.. సామాజిక పరిస్థితుల్లోనూ మార్పు రాదు. ఇంతకూ ఏ విషయంలో అంటారా? అక్కడికే వస్తున్నాం. రేషన్ షాపుల ద్వారా అందించే రేషన్ బియ్యం విషయానికి వస్తే.. దశాబ్దాలుగా ఈ బియ్యాన్ని సరఫరా చేస్తున్నా.. ఇప్పటికి సామాజిక పరిస్థితుల్లో మార్పు రాలేదన్నట్లుగా రేషన్ బియ్యం కోసం దరఖాస్తు చేసుకునే వారే కనిపిస్తారు.

ఇంతా చేసి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎంత మంది తమ సొంత అవసరాల కోసం వినియోగిస్తున్నారన్నది చూస్తే.. ప్రతి పది మందిలో ముగ్గురు.. నలుగురు మినహాయించి మిగిలిన వారంతా వారంతా తక్కువ ధరలకు హోటళ్లకు.. వ్యాపారులకు అమ్మేస్తున్న పరిస్థితి. దీనికికారణం ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యంలో నాణ్యత లేకపోవటమే. అదే సమయంలో రేషన్ బియ్యం కంటే మెరుగైన బియ్యాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు వాడుతున్నారు. ఈ కారణంగానే రేషన్ బియ్యాన్ని పెద్ద ఎత్తున అక్రమ మార్గంలో విదేశాలకు ఎగుమతి చేస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో చూస్తున్నదే.ఈ రేషన్ మాఫియాకు చెక్ పెట్టేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం వినూత్న విధానానికి తెర తీయాలని భావిస్తోంది. రేషన్ బియ్యం వద్దనుకునే లబ్ధిదారులకు.. వారి ఖాతాల్లోనే నేరుగా డబ్బులు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. ఇందుకు తగ్గట్లు ప్లానింగ్ జరుగుతోంది. అయితే.. ఇది వాస్తవ రూపంలోకి రావటానికి కొంత సమయం పట్టొచ్చు. ఒకవేళ ఇదే వాస్తవ రూపం దాలిస్తే మాత్రం.. రేషన్ మాఫియాను సమూలంగా నాశనం చేసే వీలుందని చెప్పాలి. అంతేకాదు.. బియ్యం నాణ్యత అంశం మీద కూడా ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టే వీలుంది.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రేషన్ బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. గత నెలలో మొదలైన సన్న బియ్యం పంపిణీ సానుకూల ఫలితాల్ని ఇస్తున్నట్లుగా చెబుతున్నారు. రేషన్ లో గతంలో ఇచ్చే బియ్యం కంటే సన్న బియ్యాన్ని తీసుకోవటానికి ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. అయితే.. సన్న బియ్యంలో ఇప్పుడు అందిస్తున్న క్వాలిటీని కంటిన్యూ చేయటం అతి పెద్ద సవాలుగా భావిస్తున్నారు.ఇలాంటి వేళ.. ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు.. రేషన్ బియ్యానికి ప్రత్యామ్నాయంగా డబ్బులు ఇచ్చే అంశం మీద తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేస్తే ప్రయోజనం ఉంటుందన్న మాట వినిపిస్తోంది. అదే జరిగితే.. లబ్ధిదారులకు మేలు జరగటంతో పాటు.. తమకు వచ్చే బియ్యాన్ని పదికి.. పాతిక్కు అమ్మేందుకు బదులుగా.. ప్రభుత్వంఇచ్చే నగదుతో తమకు నచ్చిన బియ్యాన్ని కొను గోలు చేస్తారని చెప్పాలి. మరి.. ఏపీ ఆలోచిస్తున్న అంశాన్ని రేవంత్ ప్రభుత్వం కూడా వీలుందని చెప్పక తప్పదు.

# ఘోర అగ్నిప్రమాదం.. 12 మంది మృతి, 3 గాయాలు క్రిమినల్ గ్యాంగ్‌ల పనేనా

**మెక్సికో:**మెక్సికోలోని గువానాజువాటో రాష్ట్రంలోని శాన్ హోసే ఇతుర్బే పట్టణంలో ఆదివారం (జూన్ 1, 2025) ఒక డ్రలిలిగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది మరణించగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరి ంచారు.అగ్నిప్రమాద కారణాలపై దర్యాప్తుఅగ్నిప్ర పమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు మున్సిపాలిటీ వెల్లడించింది. ఒక ప్రకటనలో, "మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటప ్డటానికి ప్రయత్నిస్తూ మరణించిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము" అని పేర్కొంది.మృతుల అంత్యక్రియల ఖర్చులను చెల్లించడానికి ప్రభుత్వం సహాయం అందిస్తామని మున్సిపాలిటీ అధికారులు హామీ అందించారు. మెక్సికన్ మీడియా సంస్థలు ఆదివారం వెల్లడించిన దాని ప్రకారం.. అగ్నిప్రమాదంలో మరణించిన బాధితులను రిహాబిలిటేషన్ సెంటర్ లోపల పెట్టి తాళం వేసి ఉంచినట్లు తెలిసింది. గత ఫిబ్రవరిలో కూడా మెక్సికో సిటీలోని ఒక పునరావాస కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు మరణించారు.క్రిమినల్ గ్యాంగ్‌ల పనేనా?ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, ఇది క్రిమినల్ గ్యాంగ్‌ల కార్యకలాపాలతో




సంబంధం కలిగి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతున్నాయి. ఈ ప్రాంతంలో క్రియాశీలంగా ఉన్న డ్రలిలిగ్ కార్టెల్‌లు (మాదకద్రవ్యాల ముఠాలు) గతంలో కూడా ఇలాంటి క్లినిక్‌లను లక్ష్యంగా చేసుకుని, రోగులను బలవంతంగా తమ సమూహంలోకి చేర్చుకోవడానికి ప్రయత్నించాయి.

వరుస దాడులు..కార్టెల్‌ల అకృత్యాలు!ఈ విషాద సంఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణులు ఆధారాలను సేకరిస్తున్నారని, సాక్షులను విచారిస్తున్నారని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇది డ్రలిలిగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌పై దాడి జరగడం మొదటిసారి కాదు. గత ఏప్రిల్‌లో, సినలోవాలోని ఇలాంటి ఒక కేంద్రంపై సాయుధులు దాడి చేయగా, తొమ్మిది మంది మరణించారు. తమతో చేరడానికి నిరాకరించే రోగులను కార్టెల్‌లు తరచుగా చంపేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనలు మెక్సికోలో డ్రలిలిగ్ కార్టెల్‌ల హింసాత్మక కార్యకలాపాలను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

# సాంకేతిక అద్భుతం దేశంలోనే తొలి హోలోగ్రాఫిక్ ప్రొజెక్టర్ సక్సెస్

**ఉత్తరప్రదేశ్:**టెక్నాలజీ రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్ నగరం దేశంలోనే సరికొత్త సాంకేతిక ఆవిష్కరణకు వేదికైంది. సివిల్ లైన్స్ ప్రాంతంలోని కంపెనీ బాగ్ పార్క్‌లో దేశంలోనే మొట్టమొదటి హోలోగ్రాఫిక్ ప్రొజెక్టర్ ట్రయల్ విజయవంతంగా పూర్తయింది. ఆదివారం జరిగిన ఈ మొదటి ట్రయల్ షో చాలా విజయవంతమైంది. అంతేకాకుండా, మురాదాబాద్‌లో రెండవ మోషన్ థియేటర్ కూడా సిద్ధమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ రెండింటినీ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.ట్రయల్ షోలో జిల్లా వివరాలుఈ ట్రయల్ షోలో మురాదాబాద్ జిల్లా గురించిన సమాచారం ప్రదర్శించారు. ముఖ్యంగా ఇక్కడి సంప్రదాయం ఎంత గొప్పదో చూపించారు. ఈ రెండు కొత్త ఆకర్షణలు మురాదాబాద్ ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ అందించిన గొప్ప బహుమతి అని మురాదాబాద్ మేయర్ వినోద్ అగర్వాల్ తెలిపారు. త్వరలోనే మురాదాబాద్ నివాసులు వీటి ప్రయోజనాలను పొందగలరని ఆయన అన్నారు. మురాదాబాద్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి



మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోంది.ఆపరేషన్ సింధూర్, సైనిక శౌర్యంపై ప్రదర్శనలు!మురాదాబాద్ నగర నివాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే వినోదం, విజ్ఞానం పొందేలా ఈ ప్రయత్నం జరుగుతోందని మేయర్ తెలిపారు. అలాగే, ఇతర ప్రాంతాల ప్రజలు కూడా మురాదాబాద్‌కు వచ్చి ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. త్వరలోనే హోలోగ్రాఫిక్ ప్రొజెక్టర్‌లో ప్రదర్శించబడే షోలలో ఆపరేషన్ సింధూర్, మన సైనికుల ధైర్యసాహసాల గురించి ప్రజలకు సమాచారం అందిస్తారు.నగరాభివృద్ధికి నిరంతర కృషి!మురాదాబాద్ నగర్ కమిషనర్ దివ్యాన్షు పటేల్ మాట్లాడుతూ.. మురాదాబాద్ జిల్లాను నిరంతరం సౌకర్యవం తంగా తీర్చిదిద్దే పని జరుగుతోందని తెలిపారు. దేశంలోనే మురాదాబాద్‌లో మాత్రమే ఉన్న కొన్ని ప్రత్యేక సౌకర్యాలను నగరంలో ప్రవేశపెట్టారు. ఇక్కడ ఉన్న కొన్ని పార్కులు రాష్ట్రంలోనే మురాదాబాద్ తప్ప మరెక్కడా లేని విధంగా అధునాతనంగా తయారు చేశారు. మురాదాబాద్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోంది.హూలోగ్రాఫిక్ టెక్నాలజీ అంటే ఏమిటి?హోలోగ్రామ్ టెక్నాలజీ అనేది ఇమేజ్‌లు లేదా హోలోగ్రామ్‌లను సృష్టించడానికి కాంతి తరంగాలు లేజర్ కిరణాలను ఉపయోగిస్తుంది. ఈ ఇమేజ్‌లు గాలిలో తేలుతున్నట్లుగా కనిపిస్తాయి. ఈ ఇమేజ్‌లు ఆప్టికల్ హోలోగ్రఫీ ద్వారా క్రియేట్ చేస్తారు. ఇది ఒక వస్తువు నుంచి కాంతిని సంగ్రహించి, దానిని మూడు డైమెన్షనల్ రూపంలో ప్రొజెక్ట్ చేస్తుంది. దీనిని వివిధ కోణాల నుంచి చూడవచ్చు. ఇది అచ్చం నిజం లాగా అనిపిస్తుంది. ఈ లేటెస్ట్ టెక్నాలజీతో మురాదాబాద్ పొందనుంది.

# చిన్నపిల్లల సైకిల్ పై వైసీపీ పెద్దల ప్రతాపం



**అమరావతి:**గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీ నేతలు మరింత ఫ్రస్ట్రేషన్ లోకి వెళ్లిపోయారని టీడీపీ నేతలు నిత్యం ఆరోపిస్తుంటారు! దానిని నిజం చేస్తున్నట్లుగా తాజాగా చిన్నపిల్లాడిపైనా వైసీపీ నేతలు వికృత చేష్టలకు పాల్పడ్డారు! ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. దీనిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.అవును... పసుపు రంగు జెండా చూస్తే వైసీపీ నేతలు ఎర్రెత్తిపోతున్నారంటూ టీడీపీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తుంటారు. ఇక.. సైకిల్ చూసినా వారు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నట్లున్నారని ఎద్దేవా చేస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ సందర్భంగా జరిగిన ఓ ఘటన ఈ వాదనకు బలం చేకూరుస్తూ.. తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇటీవల జోగి రమేష్ కుమారుడు వివాహ వేడుక కోసం వైసీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం వచ్చారు. ఆ సమయంలో కొంతమంది స్థానిక వైసీపీ శ్రేణులు రోడ్డు వెంట ఓ చిన్నపిల్లాడి సైకిల్ లాగి ధ్వంసం చేశారు! దీన్ని టీడీపీ మద్దతుదారులను రెచ్చగొట్టే చర్యగా పలువురు అభివర్ణిస్తున్నారు. చిన్నారి సైకిల్ లాక్కొని, కిందపడేసి తొక్కడం ఇదేమి పైశాచికానందం అంటూ టీడీపీ నేతలు మండిపడుతున్నారు.ఈ నేపథ్యంలో ఈ ఘటనపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఇందులో భాగంగా... "అబ్బే వాళ్ళేమీ మారలేదు.. వాళ్ళేమీ మారరు కూడా" అని మొదలుపెట్టిన లోకేష్.. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో కానీ, ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు.. అందుకే నాటికి నేటికీ ఎప్పటికీ అదొక సైకో పార్టీ, వాళ్ళకి సైకో నాయకుడు! అంటూ ధ్వజమెత్తారు.ఇదే సమయంలో... ప్రజలు బుద్ధి చెప్పినా వారి వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతిలో నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ వాళ్లు చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని రాస్తూ.. ఈ వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.మరోపక్క వైసీపీ శ్రేణులు ధ్వంసం చేసిన బాలుడి సైకిల్ కు బదులుగా టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు ఆదివారం కొత్త సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# మేము భిక్షమెత్తాం కానీ పాక్ ప్రధాని సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ** :బలూచిస్తాన్ లోని క్వెట్టాలో సైనిక అధికారుల సమావేశంలో ప్రసంగించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్... చైనా, అజార్ బైజా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ వంటి ఇస్లామాబాద్ మిత్రపక్షాల మధ్య మెరుగైన సంబంధాల గురించి నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ భిక్షాటన పాత్ర వ్యవహారంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... కొంతకాలంగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పాకిస్థాన్.. సాయం కోసం ప్రపంచదేశాలను, పలు అంతర్జాతీయ సంస్థలను అభ్యర్థిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల పాక్ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని అంటున్నారు. ఈ క్రమంలో మాట్లాడిన పాక్ ప్రధాని.. ఇకపై భిక్షాపాత్రతో పాక్ తమ వద్దకు వస్తుందని మిత్రదేశాలు ఆశించడం లేదని అన్నారు.ఈ సందర్భంగా... పాకిస్థాన్ కు చైనా దీర్ఘకాల మిత్రదేశం అని చెప్పిన ప్రధాని షరీఫ్... టర్కీ, యూఏఈ, అజర్ బైజాన్ ల మాదిరిగానే సౌదీ అరేబియా



కూడా అత్యంత నమ్మకమైన దేశమని అన్నారు. ప్రస్తుతం వాణిజ్యం, పరిశోధనాభివృద్ధి, విద్య, ఆరోగ్యంలో పరస్పరం భాగస్వామ్యం కావాలని వారు ఆశిస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలోనే... అన్ని విషయాల్లోనూ పరస్పరం నిమగ్నం కావాలని కోరుకుంటున్న మిత్రదేశాలు.. వారిని ఆర్థికసాయం అభ్యర్థిస్తూ రావాలని వారు ఇక కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దీంతో... అంటే ఇప్పటివరకూ ఆ పని చేసినట్లు పాక్ ఒప్పుకున్నట్లే కదా అనే కామెంట్లు నెట్టింట దర్శనమిస్తున్నాయి!ఇదే సమయంలో.. ఫీల్డ్ మార్షల్ ఆసిం మునీర్ తో పాటు ఆర్థిక భారాన్ని మోస్తున్న చివరి వ్యక్తిని తానేనని చెప్పిన పాక్ ప్రధాని షరీఫ్... దేశంలో సహజ వనరులతోపాటు మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వార ఆర్థిక సవాళ్లను అధిగమించొచ్చని అన్నారు.కాగా... తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదురుకొంటున్న పాక్ కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. ఒక బిలియన్ డాలర్ల నిధులు మంజూరు చేసింది. ఈ సమయంలో అనేక షరతులు విధించిన ఐఎంఎఫ్... భారత్ తో ఉద్రిక్తతలు పెంచుకుంటే సమస్యలు తప్పవని చురకలు అంటించింది.

# డాలర్ ఆధిపత్యానికి తెరపడబోతోందా



**అమెరికా:**డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన ప్రారంభమైన టారిఫ్ యుద్ధం తర్వాత, అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైంది. ప్రపంచ దేశాలు ఇప్పుడు డాలర్ ఆధిపత్యాన్ని ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాయి. 1971లో అప్పటి అమెరికా ఆర్థిక మంత్రి జాన్ కానల్లీ "డాలర్ మాకు అధికార కరెన్సీ, మీకు తలనొప్పి" అని చేసిన వ్యాఖ్య ఇప్పుడు ప్రపంచ దేశాలకు నిజమవుతోంది. అప్పట్లో తేలికగా తీసుకున్న ఈ మాట, నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.–ట్రంప్ విధానాల ప్రభావంట్రంప్ వాణిజ్య విధానాల ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారంపై ఆసక్తి చూపడం మొదలుపెట్టాయి. ఫలితంగా బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సాధారణంగా దేశాలు అమెరికా డాలర్లలో, ముఖ్యంగా అమెరికా ట్రెజరీ బాండ్లలో పెట్టుబడులు పెడతాయి. అయితే, ప్రస్తుతం ఈ ట్రెజరీల విలువపైనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 25 ట్రిలియన్ డాలర్లకు పైబడిన అమెరికా రుణ భారం, ఈ ట్రెజరీల భద్రతపై ప్రశ్నార్థకాలను లేవనెత్తుతోంది.– ప్రత్యామ్నాయం లేని స్థితిఅయితే, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా నిలబడగల కరెన్సీ ప్రస్తుతం దాదాపుగా కనిపించడంలేదు. యూరో, యువాన్, యెన్ వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, అవి అంతర్జాతీయంగా అమెరికా డాలర్‌కు సమానంగా లేవు. అంతర్జాతీయ లావాదేవీలలో ఇప్పటికీ అధిక శాతం డాలర్లలోనే జరుగుతున్నాయి. ప్రపంచ దేశాలు అమెరికా ప్రభుత్వం జారీ చేసిన బాండ్లలో పెట్టుబడులు పెట్టడం వల్ల, ఈ బాండ్ల విలువ పడిపోతే, ప్రపంచ దేశాలకే నష్టం జరుగుతుంది.– పారిశ్రామిక రంగ పతనంపరిమిత పారిశ్రామిక ఉత్పత్తి, అధిక జీతాల కారణంగా అమెరికా కంపెనీలు చైనా, వియత్నాం వంటి దేశాలకు తరలిపోతున్నాయి. సెమీకండక్టర్ దిగ్గజం టీఎస్ఎంసీ ప్రకారం, అమెరికాలో ఉత్పత్తి వ్యయం ఇతర దేశాలకన్నా సుమారు 40 శాతం అధికం. ఫలితంగా అమెరికా సరకుల వాణిజ్యంలో తీవ్ర లోటుతో పోరాడుతోంది. ట్రంప్ వర్గం అభిప్రాయం ప్రకారం, డాలర్ విలువ తగ్గితే అమెరికా ఉత్పత్తులు చవకై, దేశంలోనే పరిశ్రమలు తిరిగి స్థాపించబడతాయి. కానీ ఇది కేవలం ఆశాజనకంగానే ఉంది.

– సేవల రంగం ఆధారంగా అమెరికా నిలకడఅమెరికా ఆర్థిక వ్యవస్థలో 72 శాతం సేవల రంగం వాటా కలిగి ఉంది. హాలీవుడ్ సినిమాలు, టీవీ కార్యక్రమాలు, ఫైనాన్స్, మేధో హక్కులు, సాఫ్ట్‌వేర్ వంటి రంగాల్లో అమెరికా అధిక లాభాలు సాధిస్తోంది. ఈ సేవల ఎగుమతులు అమెరికా స్థిరత్వానికి కొంత మద్దతు ఇస్తున్నా, ట్రంప్ విధానాలు ఈ రంగానికీ ముప్పుగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈయూ దేశాలపై భారీ సుంకాలు విధించడం వల్ల, అమెరికా టెక్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం పెరిగింది.

– విద్యా రంగంపై ప్రభావంఅంతర్జాతీయ స్థాయిలో పేరు గాంచిన హార్వర్డ్, ఎంఐటీ వంటి విశ్వవిద్యాలయాలపై ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు పరిశోధన రంగాన్ని బలహీనపరిచే అవకాశం ఉంది. ఇది అధునాతన సాంకేతికతల అభివృద్ధిని తగ్గించి, అమెరికా ఆర్థిక, సైనిక స్థిరత్వాన్ని దెబ్బతీసే ముప్పును కలిగిస్తుంది.ప్రస్తుతానికి డాలర్‌కు ప్రత్యామ్నాయం లేకపోవడం, అది ప్రపంచంలో ప్రాధాన్యత కలిగిన కరెన్సీగానే ఉండటం వాస్తవం. అయితే, ట్రంప్ విధానాల వల్ల ఏర్పడుతున్న అనిశ్చితి, పరిశ్రమల తరలింపు, మిత్ర దేశాలు దూరమవడం వంటి అంశాలు దీర్ఘకాలంలో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేయవచ్చు. ఇప్పట్లో డాలర్ పతనమయ్యే అవకాశం లేనప్పటికీ, దాని పతనం దిశగా ప్రక్రియ మొదలైందని చెప్పవచ్చు.

## పోలీసులు రౌడీ షీటర్లను కొడితే తప్పేంటి తెనాలి ఘటన



**గుంటూరు:**ఏపీలోని గుంటూరు జిల్లా తెనాలిలో తాజాగా పోలీసులపై గంజాయి బ్యాచ్ దాడికి దిగడం, అనంతరం వారిని పట్టుకుని రోడ్డుపైనే పోలీసులు లాఠీలతో అరికాళ్లపై కొట్టడం చర్చనీయాంశంగా మారింది. ఈ చర్యను పోలీసు వర్గాలు ఇప్పటికే సమర్థించుకున్నాయి. పోలీసులపై గంజాయి బ్యాచ్ దాడి చేయడం వల్లే తాము వాళ్లను పట్టుకుని శిక్షించినట్లు చెప్పుకొస్తున్నారు. దీనిపై విమర్శలు వస్తున్న తరుణంలో ఇవాళ హోంమంత్రి వంగలపూడి అనిత దీనిపై స్పందించారు.తెనాలిలో రౌడీ షీటర్లపై పోలీసుల బహిరంగ దాడిపై హోంమంత్రి అనిత స్పందించారు. పోలీసులు ఇలా రౌడీ షీటర్లపై రోడ్డుపైనే దాడికి దిగిన ఘటనపై మీడియా ప్రశ్నకు సమాధానం ఇచ్చిన అనిత.. దీన్ని సమర్థించుకున్నారు. పోలీసులు యాక్షన్ తీసుకోలేదంటారని, ఒక స్టెప్ ఫార్వాడ్ వేస్తే ఈ రకంగా విమర్శిస్తారని అనిత చెప్పుకొచ్చారు. పోలీసుల్ని కొంత పనిచేసుకోనివ్వాలని హోంమంత్రి తెలిపారు.

తెనాలిలో పోలీసులపై రౌడీ షీటర్స్ దాడికి ప్రయత్నించారని, పోలీసుల్ని కొట్టినందుకే వాళ్లు అలా చేసారని హోంమంత్రి అనిత తెలిపారు. వాళ్లందరూ రౌడీ షీటర్స్, గంజాయి బ్యాచ్ అని హోంమంత్రి వెల్లడించారు. దీంతో అనిత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పోలీసుల్ని కొట్టిన వాళ్లను చట్టప్రకారం శిక్షించే అవకాశం ఉన్న ఇలా రోడ్డుపై వాళ్లను లాఠీలతో అందరూ చూస్తుండగా కొట్టడం, దాన్ని హోంమంత్రి సమర్థించుకోవడం చర్చనీ యాంశమవుతోంది. ఇలాంటి చర్యలను సమర్థిస్తే పోలీసులు మరింత రెచ్చిపోతారన్న చర్చ జరుగుతోంది.

## ఇది వెన్నుపోటు కాదా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్‌ఆర్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ ఘాటు విమర్శలు చేశారు.ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆయన ధ్వజమెత్తారు.చంద్రబాబు మోసాలను ఎండగడుతూ ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినం పేరుతో నిరసనలు చేపట్టామని, చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్ ను జోగి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం జయప్రదం చేయాలని పార్టీ క్యాడర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసిందని, దీనికి నిరసనగా వెన్నుపోటు దినం ఆందోళనలో పాల్గొనాలని కోరారు.ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదని, దాన్ని



ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరని అన్నారు.అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ సారథ్యంలోని గత తమ ప్రభుత్వానికి దక్కుతుందని జోగి రమేష్ అన్నారు. విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజలకు సుపరిపాలనను అందించి జగన్ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవి చూపించారని జోగి రమేష్ ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో చంద్రబాబు నిరూపించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చంద్రబాబు చెబుతున్నారని,

ఇది వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు.సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ–4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారని, పేదరికంను నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

## జపాన్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ..కృత్రిమ రక్తం



**జపాన్:**మనిషి ఒంట్లో నీరు ఎంత అవసరమో.. రక్తం అవసరం కూడా అంతే. ప్రమాదం జరిగినా.. కీలకమైన సర్జరీ చేయాలన్నా సదరు పేషెంట్ కు సూట్ అయ్యే రక్తం చాలా అవసరం. ఒకవేళ సరిపోయే రక్తం అందుబాటులో లేకుంటే సదరు పేషెంట్ కు సూట్ అయ్యే బ్లడ్ ఉన్న ఆరోగ్య వంతుడైన మనిషి రక్తాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే రక్తాన్ని ప్రాణాధారంగా భావిస్తారు. అయితే.. అవసరమైన రక్తం దొరక్క కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే పరిస్థితి. ఈ ఇబ్బందికర పరిస్థితి ఎదురు కాకుండా.. 24 గంటలు అవసరమైన రక్తం అందుబాటులో ఉండేందుకు వీలుగా కృత్రిమ రక్తాన్ని తయారు చేసే దిశగా సైంటిస్టులు ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే.ఈ పరిశోధనలకు సంబంధించి జపాన్ శాస్త్రవేత్తలు అద్భుతాన్ని ఆవిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కృత్రిమ రక్తం దిశగా క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. అవి కానీ సక్సెస్ అయితే..కోట్లాది మంది ప్రాణాల్ని కాపాడే వీలు ఉంటుంది. రోజులు గడిచే కొద్దీ బ్లడ్ అవసరాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. 2008 నాటి ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఒక్క భారతదేశంలోనే కోటి యూనిట్ల రక్తం. అయితే అందుబాటులో ఉన్నది 40 లక్షల యూనిట్లే. 2018 నాటి లెక్కల ప్రకారం అవసరమైన బ్లడ్ 2.65 కోట్ల యూనిట్లు. ఈ లెక్కన ఇప్పుడు ఈ డిమాండ్ ఇంకెంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.ఇలాంటి వేళ.. కృత్రిమ రక్తం అవసరం పెరుగుతున్న పరిస్థితి. మొట్టమొదటి రక్త మార్పిడి 1665లో ఇంగ్లండ్ లో జరగ్గా..అది కుక్కల రక్తాన్ని కుక్కలకు వినియోగించారు. 1818లో బ్రిటిష్ వైద్యుడు జేమ్స్ బ్లండెల్ మనుషుల్లో రక్తమార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత న్యూయార్క్ లో థియోడర్ గెయిలార్డ్ థామస్ అనే గైనిక్ వైద్యుడు రక్తానికి బదులుగా ఆవుపాలను వాడారు. 1875లో తన దగ్గరకు తీవ్ర రక్తస్రావంతో వచ్చిన మహిళకు 175 మిల్లీ లీటర్ల ఆవుపాలను ఎక్కించాడు. వారం పాటు జ్వరం.. గుండె వేగంగా కొట్టుకోవటంలో సమస్యలు ఎదురైనా.. తర్వాత అవన్నీ సర్దుకున్నట్లుగా గుర్తించారు. 1880 వరకు రక్తానికి బదులుగా ఆవు.. మేకపాలు ఎక్కించటం అమెరికా అంతా ఉండేది.ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతికతతో కృత్రిమ రక్తాన్ని ప్రయోగశాలల్లో డెవలప్ చేశారు.

# అమెరికా ఉగ్రదాడి వేళ భారత్ కీలక నిర్ణయం

**అమెరికా:**అమెరికాలోని కొలరాడోలో యూదులపై ఫైర్ బాంబు దాడి జరిగింది. ఆదివారం ఇజ్రాయెల్ బందీల జ్ఞాపకార్థం యూదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుమిగూడిన ప్రజలపై ఓ వ్యక్తి మండే స్వభావం గల ద్రావణాలను ను విసిరాడు. ఈ ఘటనలో కనీసం ఆరుగురు గాయపడ్డారు. దీనిపై స్పందించిన ఎఫ్.బీ.ఐ.. దీన్ని ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది! ఈ సమయంలో భారత్ స్పందించింది.

అవును... అమెరికాలోని లొకరాడోలో.. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారికి సంఘీభావంగా ప్రజలు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సమయంలో ఓ వ్యక్తి మండే స్వభావం గల ద్రావణం ఉన్న సీసాలను తీసుకొచ్చి వారిపైకి విసిరాడు. ఆ ద్రావణం మీద పడటంతో కనీసం ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే వారిని అధికారులు ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా... ఈ ఘటనకు పాల్పడిన అనుమానితుడు మహ్మద్ సబ్రీ సోలిమాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఎఫ్.బీ.ఐ. డైరెక్టర్ కాష్ పటేల్ ఈ సంఘటనను ఉగ్రదాడిగా అభివర్ణించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.దీనిపై స్పందించిన వైట్ హౌస్... ఈ దాడికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ ఘటన గురించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వివరించినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ ఐరాసలో ఈ దాడిపై మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ స్పందించింది.ఈ ఘటనపట్ల కాంగ్రెస్ లోక్ సభ



సభ్యుడు శశిథరూర్ సారథ్యంలోని భారత అఖిలపక్ష పార్లమెంట్ ప్రతినిధుల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అమెరికాకు సంఘీభావాన్ని ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఉగ్రవాదం వల్ల సంభవించే విపరిణామాలను తెలియపరుస్తామని పేర్కొంది.కాగా... పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ పై భారత్ ఎందుకు యుద్ధానికి దిగాల్సి వచ్చిందనే విషయంతో పాటు.. పాకిస్థాన్ అనుసరిస్తున్న ఉగ్రవాద అనుకూల వైఖరిని ఎండగడుతూ శశిథరూర్ సారథ్యంలోని పార్లమెంట్ ప్రతినిధుల బృందం వివిధ దేశాల్లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలో తాజాగా అమెరికాలోని కొలరాడోలో జరిగిన ఘటనపై ఈ టీమ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడిలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిసిన తర్వాత ఉపశమనం పొందినట్లు థరూర్ తెలిపారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిన అవసరాన్ని అన్నారు.

## మందుబాబులకు కొత్త నిబంధనలు ఇక మద్యం కొంటే

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం మద్యం అమ్మకాల్లో కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. నూతన మద్యం పాలసీతో బ్రాండెడ్ మద్యం తో పాటుగా రూ 99 కే క్వార్టర్ మద్యం అమందుబాటులోకి వచ్చింది. అదే విధంగా మద్యం అమ్మకాల విషయంలో ప్రభుత్వం నిఘా పెట్టింది. పని వేళల ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. మందుబాబుల నుంచి మద్యం కొనుగోలు వేళ ఫీడ్ బ్యాక్ తప్పని సరి చేసారు. ఇక.. దుకాణాల వద్దే మద్యం కొనుగోలు చేసి అక్కడే సేవిస్తే చర్యలకు సిద్దం అవుతోంది. ఇందు కోసం ప్రత్యేకంగా తనిఖీలకు నిర్ణయించారు.తాజా నిర్ణయంతోరాష్ట్రంలో మద్యం అమ్మకాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మద్యం షాపులు ఉదయం 10నుంచి రాత్రి 10 వరకు, బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11గంటల వరకు పనిచేయాలి. అయితే, పలు ప్రాంతాల్లో నిర్దే శించి సమయానికి భిన్నంగా అమ్మకాలు చేస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. అందు లో భాగంగా ఉదయం 10గంటలకు ముందే



షాపులు తెరిచి అమ్మకాలు ప్రారంభిస్తున్నారు. అలా గే రాత్రి 10తర్వాత కూడా మరో అరగంట అమ్మకాలు కొనసాగు తున్నా యి. బార్లు ఎప్పుడు వచ్చి నా బార్లా తెరిచి ఉంటున్నాయి. ఏ సమయంలో అ యినా మద్యం దొరుకుతుందంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నాయి. దీంతో ఈ ఉల్లంఘనలపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది.ప్రభుత్వ సూచనలతో రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ సమీక్షలో జిల్లా స్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు. మద్యం షాపులు, బార్ల పనివేళల ఉల్లంఘనలు, షాపుల వద్ద తాగుడుపై అధికారులు నిఘా పెట్టారు. అందులో భాగంగా ప్రతిరోజూ షాపులు, బార్ల పనివేళలు ప్రారంభానికి ముందు, ముగిసే సమయంలో కానిస్టేబుళ్లను పంపి ఫొటోలు తీయించాలని ఆదేశించారు. జియో కోఆర్డి నేట్స్ రికార్డ్, సమయం రికార్డు అయ్యేలా ఫొటోలు తీసి కానిస్టేబుళ్లు స్టేషన్ల సీఐలకు పంపుతు న్నారు. వారు వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు. గతంలో మద్యం షాపుల వద్ద తాగేందుకు వీలుగా పర్మిట్‌రూమ్‌లు ఉండేవి.

## మందగించిన నైరుతి, మళ్లీ భగభగ



**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ముందస్తుగానే వచ్చిన నైరుతి మందగిం చింది. నైరుతి రాకతో చల్లబడిన వాతావరణంలో మార్పు మొదలైంది. వరుసగా వర్షాలు కురిసిన జిల్లాల్లో తిరిగి వేడి పెరుగుతోంది. ఉక్కపోత కొనసా గుతోంది. రెండు రోజులుగా రుతుపవనాలు మందగించటంతో ఈ మార్పులు వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని పలు జిల్లాలకు హెచ్చరిక చేసింది.నైరుతి రుతుపవనాల విస్తరణ తర్వాత రెండు, మూడు రోజులు కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టాయి. పడమర దిశ నుంచి పొడిగాలులు వీయడంతో ఒక్కసారిగా ఎండ, వేడి వాతావరణం పెరిగింది. పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. జంగమహేశ్వరపురంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ ఉరుములు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని, ఎండతీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. కాగా, సోమవారం అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.అదే విధంగా విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆదివారం అలాగే విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు తెలంగాణలోనూ సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం గరిష్టంగా నల్గొండలో 39.5 డిగ్రీలు, కనిష్టంగా మహబూబ్‌నగర్‌లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భిన్నమైన వాతావరణ పరిస్థితుల వేళ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి, ఉక్కపోత పెరగటం తో మళ్లీ వేసవి ఇబ్బందులు కనిపిస్తున్నాయి.

## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది



**అమరావతి:**గత నెల 15వ నుంచి జూన్ 2వ తేదీ వరకు బదిలీలకు ఆర్థికశాఖ అనుమ తిచ్చింది. ఆ గడువు జూన్ 2తో ముగుస్తుం డటంతో తాజాగా మరో వారం రోజులు పొడిగించారు. ఉద్యోగుల సాధారణ బదిలీల గడువును ఈ నెల 9వ తేదీ వరకు పొడిగించారు. ఈమేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. జూన్ 10వ తేదీ నుంచి మళ్లీ బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది.ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల గడువును పొడిగించింది. గత నెల 15వ తేదీన ఉద్యోగుల బదిలీల పై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఈ రోజు (జూన్ 2) వరకు తొలుత ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల కు అవకాశం కల్పించింది. కాగా, ఇప్పుడు ఈ గడువును ఈ నెల 9వ తేదీ వరకు పొడిగించారు. ఇందుకనుగుణంగా అప్పటి వరకు బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. ఆయా శాఖల బదిలీల్లో అర్హతలపై ఇప్పటికే మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. బదిలీల గడువును పెంచాలని ప్రభుత్వానికి ఇప్పటికే ఉద్యోగ సంఘాల నేతలు విన్నవించారు. మరో ఏడు రోజుల పాటు బదిలీలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కాగా, కొన్ని శాఖల్లో బదిలీ ప్రక్రియలో జాప్యంతో పాటుగా ఉద్యోగుల నుంచి వస్తున్న వినతుల మేరకు ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.బదిలీలకు సంబంధించిన నిబంధనల పైన ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. ఉద్యోగులు ఒకే చోట ఐదేళ్లు పూర్తి అయితే ఖచ్చితంగా బదిలీ చేయాలని సూచించింది. అదే విధంగా ఒకే పదో న్నతి పొంది ఒకే ప్రాంతంలో ఐదేళ్లు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తున్నారు.

## తిరుమలలో కోటి మందికి పైగా..



**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం నాడు ఏకంగా 95,080 మంది భక్తులు శ్రీవారి దర్శిం చుకున్నారు. వారిలో 39,668 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్కరోజే హుండీ ద్వారా 3.47 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 20 నుంచి 22 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.వేసవి సెలవుల కారణంగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. వైకుంఠం కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల కోసం టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాదం, మంచినీటిని అందజేసే ఏర్పాట్లు చేసింది.శనివారం నాడు శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 95 వేలను అధిగమించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది సరికొత్త రికార్డు. దాదాపు దశాబ్ద కాలం తరువాత శ్రీవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం ఇదే తొలిసారి.

## కీలక పరిణామం.. సుబ్బారెడ్డి లాబీయింగ్ ని నవ్వుతూ తిరస్కరించిన ఆర్కే

**అమరావతి:**వైసీపీ నాయకుడు, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కి సంబంధించిన ఓ ఆసక్తికర పరిణామం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తన టిక్కెట్ తదనంతర పరిణామాలపై ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చేసిన లాబీయింగ్ ను ఆర్కే నవ్వుతూ తిరస్కరించారనే విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది.అవును... గత కొంతకాలంగా వైసీపీలో ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అయితే 2019 - 2024 మధ్య వైసీపీ అధికారంలో ఉన్నప్పటికీ తనకు తగినంత గుర్తింపు రాలేదనే విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే వైసీపీని వదిలి షర్మిల వైపు చూశారనే చర్చ జరిగిందని అంటారు!వాస్తవానికి గతంలో జగన్ కు అత్యంత సన్నిహితులైన వారిలో ఆర్కే ఒకరనే చెప్పాలి. ఈ క్రమంలోనే 2014 - 19 మధ్య చంద్రబాబు పాలనలో అమరావతి పేరు చెప్పి తీవ్రమైన అవినీతి జరిగిందని చెబుతూ ఆయన కోర్టు మెట్లెక్కి పోరాడారు! అయితే.. అప్పట్లో తన పోరాటానికి పార్టీ నుంచి రావాల్సిన మద్దతు రాలేదనేది ఆర్కే అసంతృప్తి అని చెబుతారు!ఏది ఏమైనా 2019 ఎన్నికల్లో అమరావతి రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ సాక్ష్యత్తు నారా లోకేష్ పై మంగళగిరి నియొజకవర్గం నుంచి సుమారు 5,337 ఓట్ల తేడాతో ఆర్కే విజయం సాధించారు. దీంతో..



జగన్ క్యాబినెట్ లో ఫస్ట్ లిస్ట్ లో ఆయన పేరు కన్ఫాం అనే చర్చ జరిగింది. అయితే జగన్ ఏ దశలోనూ ఆర్కేకు ఆ ఛాన్స్ ఇవ్వలేదు!ఇదే సమయంలో... 2024 ఎన్నికలకు కొన్ని నెలల ముందు సామాజికవర్గ సమీకరణల ప్రకారం మంగళగిరి టిక్కెట్ ఆర్కేకి ఇవ్వడంలేదనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఆ సమయంలో రెండు, మూడు పేర్లపై చర్చ నడిచింది. దీంతో.. 2023 డిసెంబర్ 11న ఎమ్మెల్యే పదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆర్కే రాజీనామా చేశారు.వైసీపీలోని అంతర్గత రాజకీయాలే అందుకు కారణం అని చెప్పకనే చెప్పారు! అనంతరం 2024 సార్వత్రిక ఎన్నికల ముందు జనవరి 21న జగన్ సోదరి వైఎస్ షర్మిల సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే అక్కడ తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత వచ్చో ఏమో కానీ.. తిరిగి వైసీపీలో వచ్చేశారు!కట్ చేస్తే... ఇటీవల పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నిర్వహించిన వైసీపీ గుంటూరు జిల్లా నాయకుల సమావేశానికి హాజరయ్యారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. ఈ సమయంలో.. పార్టీలో గతంలోలాగా క్రియాశీల పాత్ర పోషించాలని ఆర్కేను వైవీ సుబ్బారెడ్డి కోరారని తెలుస్తోంది.ఇదే సమయంలో.. వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఇప్పిస్తానని కూడా సుబ్బారెడ్డి.. ఆర్కేకు హామీ ఇచ్చారని.. ఇకపై మంగళగిరి నియోజకవర్గంలో యాక్టివ్ గా ఉండాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరినట్లు తెలుస్తోంది. కాకపోతే.. పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రివర్గంలో చోటుపై మాత్రం హామీ ఇవ్వలేనని వైవీ చెప్పినట్లు తెలుస్తోంది.అయితే... ఈ లాబీయింగ్ పై తనదైన శైలిలో నవ్వుతూ స్పందించిన ఆర్కే... సుబ్బరెడ్డి ఇచ్చిన ఆప్షన్స్ ను సున్నితంగా తిరస్కరించారని అంటున్నారు. ఈ సందర్భంగా తనకు అసలు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఏమాత్రం ఆసక్తి లేదని స్పష్టంగా చెప్పారని సమాచారం. దీంతో.. వైవీ సుబ్బారెడ్డి మౌనంగా ఉండిపోయారని అంటున్నారు. మరి ఈ విషయంలో జగన్ ఎంట్రీ ఉంటుందా.. లేక, మరో అభ్యర్థిపై దృష్టి పెడతారా అనేది వేచి చూడాలి!

## ఓటమి వేళ టీడీపీకి అనిత.. సునీతల మాదిరి వైసీపీ ఎవరూ లేరా




**అమరావతి:**బెల్లం చుట్టూ ఈగల మాదిరి.. అధికారం చేతిలో ఉన్నప్పుడు వాళ్లు.. వీళ్లు అన్న తేడా లేకుండా అందరూ ఎగబడుతుంటారు. అధినేతను తమకు మించి ప్రేమించేవారు.. అభిమానించే వారు ఇంకెవరు ఉండరన్నట్లుగా బిల్డప్ ఇస్తారు. ఈ హడావుడిలో నిజంగా.. నిజాయితీగా ప్రేమించేటోళ్లు.. అభిమానించేటోళ్లు పెద్దగా హైలెట్ కారు. అలాంటి ఆణిముత్యాల్ని.. వీర విధేయుల్ని గుర్తించి వారికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన అవసరం అధినేత మీదనే ఉంటుంది. ఇప్పుడు అలాంటి వారి కోసం భూతద్దం వేసుకొని వెతకాల్సిన దుస్థితి వైసీపీలో నెలకొంది.
ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఉన్న మహిళా నేతలు.. వారి అనుభవించిన రాజసాల గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ఇంతమంది మహిళా నేతలు ఉన్న పార్టీ ఇదేనేమో అన్నట్లుగా వైసీపీ వెలిగిపోయింది. వైసీపీలో బాగా హైలెట్ అయిన మహిళా నేతల పేర్లు చెప్పమంటే అందరి నోట ముందు వచ్చే మాట ఆర్కే రోజా.. ఆ తర్వాత విడుదల రజనీ.. వాసిరెడ్డి పద్మ.. ఇలా చెప్పుకుంటూ పోతే పదవుల్ని పొందినోళ్లు మాత్రమే కాదు.. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వైసీపీకి వీర విధేయులుగా ఎంతోమంది చెలరేగిపోయారు.గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారున ఓటమి తర్వాత నుంచి పార్టీలో పేరున్న మహిళా నేతలు ఒక్కొక్కరుగా కనిపించకుండా పోతున్న పరిస్థితి. అది ఆర్కే రోజా కావొచ్చు.. విడుదల రజనీ.. వంగా గీత కావొచ్చు.. ఇంకెవరైనా కావొచ్చు. వాసిరెడ్డి పద్మ విషయానికి వస్తే.. ఆమె ఏకంగా పార్టీనే మార్చేశారు. ఇక.. మిగిలిన మహిళా నేతల గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. డిప్యూటీ సీఎంగా పని చేసిన పాముల పుష్పశ్రీవాణి.. మంత్రిగా వ్యవహరించిన ఉష శ్రీచరణ్.. నాగులాపల్లి ధనలక్ష్మి.. బాలయ్య మీద పోటీ చేసిన దీపిక.. లోకేశ్ మీద పోటీ చేసిన మురుగుడు లావణ్య కావొచ్చు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది వైసీపీ మహిళా నేతలు ఇప్పుడు కనీసం కనిపించని పరిస్థితి.అధికారం లేని వేళలో తోపు నేతలే అన్ని మూసుకొని ఉంటారు? అలాంటిది మహిళా నేతలు ఎలా బయటకు వస్తారు? ఎలా పోరాడతారు? లాంటి పనికిమాలిన ప్రశ్నలు కొందరు వేయొచ్చు. అదే నిజమైతే.. పార్టీ అధికారంలో లేని వేళలో.. పార్టీ తరఫున పని చేసిన టీడీపీ మహిళా నేతలు అనిత.. సునీతల మాటేమిటి? వీరే కాదు.. మరింత మంది సోషల్ మీడియాలోనూ తమ వాదనల్ని వినిపించటాన్ని మర్చిపోకూడదు.ఇదంతా చూసినప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఈగల దండులా చుట్టూ చేరిన మహిళా నేతల్లో పార్టీ కోసం.. అధినేత కోసం పోరాడే దమ్మున్న మహిళా నేత ఒక్కరంటే ఒక్కరు కూడా వైసీపీ లేకపోవటాన్ని ఆ పార్టీ వారు జీర్ణించుకో లేకపోతున్నారు. యాంకర్ శ్యామల కొద్దిగా హడావుడి చేసినా.. మారుతున్న పరిణామాల నేపథ్యంలో మౌనాన్ని ఆశ్రయిస్తున్న పరిస్థితి. మొత్తంగా.. టీడీపీ మాదిరి వైసీపీకి కూడా ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొని ఎదురొడ్డి ఉందని మాత్రం చెప్పక తప్పదు.

## బయటకు వచ్చిన కుట్ర కోణం భక్తుడి వీడియో తీసింది టీటీడీ ఉద్యోగే

**తిరుమల:**తిరుమలలో శ్రీవారిని దర్శించేందుకు వచ్చే భక్తులకు నిరీక్షణ అన్నది కొత్త కాదు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు పది నుంచి ఇరవై గంటల వరకు వెయిట్ చేయటం తెలిసిందే. ఈ నిరీక్షణ పెరిగేకొద్దీ భక్తుల్లో సహనం కోల్పోతూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో నిరసనలు.. తోపులాటలు చోటుచేసుకోవటం తెలిసిందే. ఇదంతా ఒక ఎత్తు అయితే.. భక్తుల్ని ఉసిగొల్పి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసే కొత్త తీరు ఈ మధ్యన చోటుచేసుకోవటం తెలిసిందే.తిరుమల సర్వదర్శనం క్యూలైన్ లో రెండు రోజుల క్రితం కాకినాడకు చెందిన అచ్చారావు అనే భక్తుడు.. టీటీడీ ఛైర్మన్.. అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలపటం.. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావటంతో టీటీడీ ఈ ఉదంతంపై ఫోకస్ చేసింది. భక్తుల్ని రెచ్చగొట్టేలా మాట్లాడిన అచ్చారావు వైసీపీకి చెందిన నాయకుడిగా గుర్తించారు. అయితే.. తాను విచక్షణ కోల్పోయి మాట్లాడానని.. తన పొరపాటు వ్యాఖ్యల్ని



వెనక్కి తీసుకుంటున్నట్లుగా పేర్కొన్న అచ్చారావు.. తాను వ్యతిరేకంగా మాట్లాడితే ప్రత్యేక దర్శనం ఇస్తారన్న ఉద్దేశంతో చేసినట్లుగా పేర్కొన్నారు.తాను చేసిన తప్పునకు టీటీడీని క్షమాపణ కోరారు.అయితే.. రాజకీయ కోణంలో వివాదాన్ని తెర మీదకు తీసుకొచ్చి భక్తుల మనోభావాల్ని దెబ్బ తీసిన నేపథ్యంలో పోలీసులు అతడిపై బైండోవర్ కేసును నమోదు చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. క్యూలైన్ లో ఉన్న భక్తుడి వీడియో తీసింది ఎవరు? అన్న అంశంపై టీటీడీ ఫోకస్ చేయగా.. కొత్త విషయం వెలుగు చూసింది. భక్తుల్ని రెచ్చగొట్టేలా మాట్లాడిన వ్యాఖ్యల్ని రికార్డు చేసింది టీటీడీ ఉద్యోగి అన్న విషయాన్ని గుర్తించారు.ఆరోగ్య విభాగంలో పని చేసే అతను అచ్చారావు నిరసనను ప్రోత్సహించటంతో పాటు.. వీడియో తీసి వైసీపీకి చెందిన సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వైనాన్ని విజిలెన్స్ విభాగం గుర్తించింది. ఈ ఘటన వెనుక ఉన్న కుట్ర కోణాన్ని పోలీసులు.. నిగా విభాగాలు లోతుగా విచారిస్తున్నాయి. ఈ సందర్భంగా ఈ మధ్యన వైసీపీ నేత.. మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేసిన వ్యాఖ్యల్ని గుర్తు చేసుకు ఒటున్నారు. టీటీడీలో తమ వాళ్లు రెండు వేల మంది పని చేస్తు న్నారని.. ఏం జరిగినా తమకు ఇట్టే తెలిసిపోతుందని చెప్పటం తెలిసిందే. టీటీడీ పరిపాలనా వ్యవస్థ చూసింది.

## మనోడి చేతిలో ఓటమి తట్టుకోలేక పిడికిలితో చెస్ బోర్డు టేబుల్ కొట్టేశాడు




**ఢిల్లీ :**క్లాసికల్ చెస్ పోటీల్లో సంచలనం చోటు చేసుకుంది. ఇప్పటికే చెస్ ప్రపంచంలో సంచలనాల్ని క్రియేట్ చేస్తున్న మనోడు గుకేశ్ తాజాగా మరో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇతగాడి చేతిలో ప్రపంచ చెస్ దిగ్గజాల్లో ప్రముఖుడు మాగ్నస్ కార్లసన్ ఓటమిపాలయ్యారు. ప్రత్యర్థిని తేలిగ్గా తీసుకుంటే ఎలాంటి ఫలితాలు వస్తాయన్న దానికి నిదర్శనంగా ఈ పోటీని చెప్పొచ్చు. తాజా విజయంతో తొలి రౌండ్ లో ఎదురైన ఓటమికి సరైన బదులు తీర్చుకున్నట్లైంది. ఈ పోటీ సందర్భంగా చోటు చేసుకున్న ఒక పరిణామం కార్లసన్ ఓటమికి మించి వైరల్ అవుతోంది.అదేమంటే.. గుకేశ్ చేతిలో ఓటమిని భరించలేని కార్ల్ సన్ తన పిడికిలితో ఒక్కసారిగా చెస్ బోర్డు టేబుల్ ను గట్టిగా కొట్టాడు. ఆ వెంటనే తన తప్పును గుర్తించిన అతను.. గుకేశ్ కు రెండుసార్లు సారీ చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఓడిన కార్ల్ సన్ మాత్రమే కాదు.. ఈ పోటీలో గెలిచిన గుకేశ్ సైతం షాక్ లోనే ఉన్నాడు. ప్రపంచ చెస్ చరిత్రలో మేటి ఆటగాడైన కార్ల్ సన్ ను ఓడించిన గుకేశ్ కొన్ని సెకన్ల పాటు ఆ షాక్ లోనే ఉండిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.నార్వే చెస్ టోర్నీలో భాగంగా ఆరో రౌండ్ లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుతంగా నిలబడ్డాడు. కార్ల్ సన్ చేసిన తప్పిదాన్ని అద్భుతంగా పట్టుకున్న గుకేశ్.. అతడి మీద పట్టు సాధించటమే కాదు.. అనూహ్య రీతిలో ఓటమిపాలు చేశాడు. ప్రపంచ నంబరు మూడో స్థానంలో ఉన్న గుకేశ్.. ప్రపంచ చాంపియన్ ను ఓడించిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది.
సొంతగడ్డ మీద జరిగిన మ్యాచ్ లో మాగ్నస్ పైచేయి సాధించినప్పటికీ.. ఒత్తిడి చిత్తు చేస్తూ గుకేశ్ తన ఆటను డిఫెన్స్ లో ఆడి.. చివర్లో ప్రత్యర్థిని బోల్తా కొట్టించిన వైనం ఆసక్తికరంగా మారింది. గత ఏడాది ఇదే టోర్నీలో కార్ల్ సన్ ను భారత్ కు చెందిన చెస్ స్టార్ ప్రజ్ఞానంద ఓడించటం తెలిసిందే. 19 ఏళ్ల గుకేశ్.. 34 ఏళ్ల మాగ్నస్ కార్ల్ సన్ ను ఓడించిన వైనం ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. నార్వే చెస్ టోర్నమెంట్ లో వినియోగించే టైం కంట్రోల్ కారణంగా కార్ల్ సన్ ఒత్తిడికి గురయ్యాడు. ఆట చివర్లో ఒక తప్పిదం చేశాడు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న గుకేశ్ దాన్ని సద్వినియోగం చేసుకొని తిరుగులేని కౌంటర్ అటాక్ తో కార్ల్ సన్ ను కంగుతినిపించాడు. ఈ టోర్నీలో మొదటి రౌండ్ లో గుకేశ్ ను కార్ల్ సన్ ఓడించగా.. తాజా విజయంతో బదులు తీర్చుకున్నట్లైంది.

## హమ్మయ్య చర్లపల్లికి వెళ్లాల్సిన అవసరం లేని రైళ్లు ఇవే

**విశాఖపట్నం :**వేసవి సెలవులు ముగిసిన పాఠశాలల, కళాశాలలు తెరుచుకోనుండటంతో ప్రయాణికుల రద్దీ పెరుగుతోంది. ఈ రద్దీకి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెలలో 150 ప్రత్యేక రైళ్లను నడపబోతున్నట్లు అధికారులు వెల్లడిం చారు. అయితే వీటిపై తగిన ప్రచారం లేక చర్ల పల్లి నుంచి విశాఖపట్నం మధ్య నడుపుతున్న ప్రత్యేక రైళ్లన్నీ ఖాళీగా నడుస్తున్నాయి. ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్ మధ్య 16 రైళ్లు నడపబోతున్నారు. దాదాపు నెలరోజులకు పైగా ఇవి నడవనున్నాయి. అదృష్టం ఏమిటంటే ఈ రైళ్లన్నీ సికింద్రాబాద్ నుంచి నడవ డమే.సికింద్రాబాద్ నుంచి కాకినాడ




టౌన్ కుజూన్ 12, 19, 26 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే ప్రత్యేక రైలు (నెం. 07041) ప్రతి గురువారం రాత్రి 10:40 గంటలకు బయలుదేరుతుంది. శు క్రవారం ఉదయం 10:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. జులై నెలలో 3, 10, 17, 24, 30 తేదీల్లో కూడా నడుస్తుంది. కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం సాయంత్రం 6:55 గంటలకు బయలుదేరుతుంది. తర్వాత రోజు ఉదయం 07:00 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ కు చేరుకుంటుంది. జూన్ 13 నుంచి ఆగస్టు1 వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో హాల్టింగ్ ఉంది. ఫస్ట్ సెకండ్ థర్డ్ స్లీపర్, జనరల్, దివ్యాంగుల బోగీలుంటాయి.జూన్ ఆరోతేదీ నుంచి కొన్ని ప్రత్యేక రైళ్లను అధికారులు అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే ఇవన్నీ చర్లపల్లి నుంచి నడవ నున్నాయి. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వరకు ప్రతి శుక్రవారం ఒక రైలు బయలుదేరుతుంది. జులై 25 వరకు నడుస్తుంది. అలాగే తిరుగు ప్రయాణంలో జూన్ ఏడోతేదీ నుంచి జులై 26వ తేదీ వరకు చర్లపల్లి నుంచి విశాఖపట్నం వరకు ప్రత్యేక రైలు నడుస్తుంది. వీటికి సరైన ప్రచారం కల్పించడంలో అధికారులు నడిచాయి.

# విద్యారంగ పటిష్టత..నీటిమీద రాతలు !



ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

---

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

**● అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం**


**న్యూఢిల్లీ,జూన్2:** కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

# విద్యార్థుల వీసాల విలాపం




అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు.అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది.

# సరిహద్దు ప్రజలకు కేంద్రం భరోసా



పాకిస్తాన్ ఇటీవల జరిపిన దాడులతో జమ్మూకశ్మీర్‌లో ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని ఇళ్లు, దుకాణాలు, ప్రార్థనా మందిరాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ధ్వంసమైన ఈ నివాసాలను పునరుద్ధరించుకోడానికి కేంద్రం త్వరలో పరిహార ప్యాకేజీని ప్రకటిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించడం సరిహద్దు నివాసాల ప్రజల్లో ఆశాకిరణం ఉదయించింది. పుంచ్‌లోని బాధిత కుటుంబాలను శుక్రవారం (మే 30) ఆయన పరామర్శించారు. పాక్ ఎలాంటి దాడులు చేసినా సరిహద్దుల్లోని ప్రజలే మొదట గురవుతున్నారన్న విషయాన్ని కేంద్రమంత్రి అమిత్ షా సరిగ్గానే గుర్తించారు. సరిహద్దు వెంబడి గత పదేళ్లలో ఇప్పటిదాకా 9500కు పైగా బంకర్లు నిర్మించామని, పాక్‌తో సంఘర్షణల సమయంలో మూడు రోజులపాటు స్థానికులకు రక్షణ కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషించాయన్నారు.సరిహద్దుల్లో నివసించే ప్రజలకు పాక్ దాడులనుంచి రక్షణ కోసం అండర్‌గ్రౌండ్ షెల్టర్లు భారీ స్థాయిలో నిర్మించడానికి కేంద్రం యోచిస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ నష్టాలను అంచనా వేసే ప్రక్రియలో ఉంది. పూంచ్ జిల్లాకు జరిగిన కష్టనష్టాలపై బిజెపి నియమించిన కమిటీ హోం మంత్రిత్వశాఖకు ప్రాథమిక నివేదిక సమర్పించింది. పాక్ బాంబుల దాడికి పూంచ్‌లో 690, యురిలో 534 మొత్తం 1500 ఇళ్లు ధ్వంసం అయ్యాయని, మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక్క పూంచ్‌లోనే 14 మంది మృతి చెందారని నివేదికలో పేర్కొంది. పూంచ్, బారాముల్లా, కుప్వారా, రాజౌరీ ప్రాంతాల్లోని పట్టణాలపై పాక్ బాంబుల దాడులు జరిగాయి. పౌరుల కనీస మౌలిక సౌకర్యాలు బాగా దెబ్బతిన్నాయి. శుక్రవారం అమిత్ షా ఈ బాధిత ప్రాంతాలన్నీ పర్యటించి ప్రజలకు సంఘీభావం తెలిపారు. మృతుల కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.అంతకు ముందు లోక్‌సభ విపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాధితులను పరామర్శించారు. ఈ విధంగా ప్రభుత్వంనుంచి, విపక్షాలనుంచి ప్రతినిధులు వచ్చి భరోసా ఇవ్వడంతో కొంతవరకు తమకు నిబ్బరం కలిగినట్టు సరిహద్దులోని ప్రజలు భావిస్తున్నారు. అలాగే భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు ఎలాంటి గడువు తేదీ లేదని భారత్ ఆర్మీ ప్రకటించడం మరింత నిబ్బరం కలిగించింది. పాక్ బాంబు దాడులకు చెల్లాచెదురైన సరిహద్దులోని ప్రజలు తమ నివాసాలకు తిరిగి క్రమంగా చేరుకొంటున్నారు. జీవితాలు సాధారణ స్థితికి వస్తున్నాయి. బాధిత కుటుంబాల డిమాండ్లను నెరవేర్చడానికి జమ్మూకశ్మీర్ ప్రభుత్వం సతమతమవుతోంది. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రూ. 1.2 లక్షల వంతున సహాయం అందించడానికి ప్రయత్నిస్తోంది.అయితే ధ్వంసమైన తమ కాంక్రీట్, బహుళ అంతస్తుల భవనాలను తిరిగి నిర్మించుకోడానికి ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఆందోళన నెలకొన్న సమయంలో అమిత్ షా రిలీఫ్ ప్యాకేజీ విషయంలో ఇచ్చిన హామీ బాధితులకు ఆశాకిరణంలా కనిపించింది. మొత్తం 9500 బంకర్లలో జమ్మూ డివిజన్‌లో 8000, కశ్మీర్ వ్యాలీలో 1500లను కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు నిర్మించడం గమనార్హం. అయితే ముఖ్యంగా కశ్మీర్ లోయలో చాలా తక్కువగా ఉన్న జనావాస ప్రాంతాల్లో అకస్మాత్తుగా పాక్ బాంబుల దాడి జరిగితే తక్షణం సురక్షిత స్థావరాలకు చేరుకోవడానికి వీలుగా వ్యక్తిగత బంకర్లు నిర్మించాలన్న డిమాండ్ బాగా వినిపిస్తోంది. పహల్గాంలో పాక్ వత్తాసుతో ఉగ్రవాదుల దాడి జరిగిన తరువాత ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలగాలు గట్టిగానే దాయాదికి బుద్ధి చెప్పాయి. అయితే దీంతో నిబ్బరం పనికిరాదు.పాకిస్తాన్‌కు అన్నివిధాలా అండదండలు అందించడానికి చైనా సంసిద్ధమవుతోంది. అయిదోతరం స్టెల్త్ ఫైటర్ జెట్లను నలభై వరకు చైనా పాకిస్తాన్‌కు అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడు బంగ్లాదేశ్ కూడా చైనా సాయం కోరుతోంది. సరిహద్దుల్లో పొంచి ఉన్న ఈ ముప్పును బలంగా ఎదుర్కోవడానికి భారత్ నిరంతరం అప్రమత్తం కావలసిన సమయం ఏర్పడింది. రణవ్యూహాలే కాదు, దానికి తగిన అత్యంత ఆధునిక ఆయుధాలను సమకూర్చుకోవడంలో వెనుకబడరాదు. అత్యాధునిక యుద్ధవిమానాలు మనకు తగినంత లేనందున వాయుసేన పోరాటంపై ఆమేరకు ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆయుధాల ఒప్పందాలు కుదిరి ఏళ్లు గడుస్తున్నా సమయానికి ఆయుధాలు సరఫరా కావడం లేదని సాక్షాత్తు ఎయిర్ చీఫ్ మార్షల్ (ఎసిసీఎం) అమర్ ప్రీత్ సింగ్ ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఆందోళన వ్యక్తం చేశారంటే రక్షణ ఆయుధాల సంపత్తిలో మనం ఏ స్థితిలో ఉన్నామో ఆలోచించాల్సిందే.ఉదాహరణకు తేజస్ ఫైటర్ జెట్ల కోసం 1984 లోనే సన్నాహాలు జరిగితే, 2016 నాటికి వాయుసేనకు తొలిసారి తేజస్ సమకూరింది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తమ దేశాల భద్రతకు గగనతలం లోనే ఇనుప గోడలు కట్టుకుంటున్న చర్యలను గమనించాలి. చైనా, పాకిస్థాన్ దేశాల బారినుంచి మనం రక్షించుకోవాలంటే మన వైమానిక దళంలో కనీసం 42 స్క్వాడ్రన్లు ఉండాలని రక్షణ రంగ అధికార యంత్రాంగా అంచనాగా సూచిస్తోంది. ఒక్కో స్క్వాడ్రన్‌లో 18 వరకు యుద్ధ విమానాలు ఉంటాయి. ఇప్పుడు మనకు 31 స్క్వాడ్రన్లే అందుబాటులో ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుత అవసరాలకు తగినట్టు ఆయుధాల సమీకరణలో ప్రభుత్వం జాప్యం లేకుండా ముందుచూపుతో వ్యవహరించడం అవసరం .

మంగళవారం,
జూన్ 03, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 4న వెన్నుపోటు దినం నిరసనకు తరలిరండి



**ఆలూరు డివిజన్**

ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల కేంద్రం లో ఈ నెల 4న ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో జరిగే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలి రావాలని మండల కన్వీనర్ షఫీ ఉల్లా గారు అన్నారు. అలాగే వైస్సార్సీపీ నాయకులు అందరు కలిసి వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు, తాలూకా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు

# వికలాంగత్వంతో బాధపడుతున్న అమర్నాథకు త్రీ వీలర్ మోటార్ సైకిల్ మంజూరు చేయండి :బిజెపి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి



**పుట్లూరు 03:** భారతీయ జనతా పార్టీ సింగన మల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండలం ఎంపీడీఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది పుట్లూరు మండలంలో నాగిరెడ్డిపల్లి గ్రామంలో పుట్టుక లోనే వికలాంగత్వం ఏర్పడి రెండు కాళ్ళ లేక ఇబ్బంది పడుతున్న సాకలి అమర్నాథ్ అనే అతనికి స్వయంగా ఎక్కడికి పోవాలన్నా మనిషి సాయం కావాలని కావున అతనికి ఒక త్రీ వీలర్ మోటార్ సైకిల్ మంజూరు చేయాలని చేసిన చో తన పనులు తాను చేసుకొని రాగలడని తెలియజేయడం జరిగినది. కావున పుట్టుకతో వికలాంగుడైన రెండు కాళ్ళ లేని చాకలి అమర్నాథ్ కి త్రీ వీలర్ మోటార్ సైకిల్ మంజూరు చెయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పుట్లూరు మండలం ఎంపీడీ ఓ కు అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల నాయకులు గంగాధర్ లోమడ రాము, కె . నాగేంద్ర, కేసంరెడ్డి.రామచంద్రారెడ్డి, గుర్జల రామశేఖర్ రెడ్డి, విహెచ్పి బండి రాజశేఖర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ SFI



**ఆదోని :** డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ప్రతి స్కూల్ బస్సుకి డ్రైవర్ తో పాటు క్లీనర్ కూడా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఈరోజు SFI విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిరీష దీప్తి గారికి వినతి పత్రం అందజేశారు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ పట్టణంలోని ఉన్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో స్కూలు బస్సులు సరైన ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థులు ప్రాణాలతో చలగాటం ఆడుతున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# అర్హులైన పేదవారికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.ఇల్లు కట్టించి ఇవ్వాలి సిపిఐ డిమాండ్




**ఆదోని : 03:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ.రాష్ట్ర సమితి పిలిపి ఆస్పరి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు అర్హులైన నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి ఖాళీ స్థలం ఇవ్వాలని పట్టణాల్లో రెండు సెంట్లు ఖాళీ స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ప్రభుత్వం డబ్బులు మంజూరు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ధర్నా చేయడం జరిగింది.ద

# సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు మండల తాసిల్దార్ కు వినతి పత్రం రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాగ్దానం నిలుపుకోవాలి డి పెద్దయ్య డిమాండ్






**పుట్లూరు 03:** పుట్లూరు మండల సిపిఐ కార్యదర్శి డి పెద్దయ్య మాట్లాడుతూ. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన వాగ్దానంలో ఒకటైన పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామా లలో మూడు సెంట్లు ప్రభుత్వం ద్వారా స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అలాగే సంపద సృష్టించి ఆ సంపద ప్రజలకు పంచుతానని ప్రజలకు చంద్రబాబు నాయుడు వాగ్దానం ఇవ్వడం జరిగినదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయకపోవడం దారుణమని వెంటనే కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా పల్లెల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం వెంటనే ఇల్లు లేని నిరుపేదలకి ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాజు ఓబుళపతి బాలు శివ దావీద్ నడిపి నారాయణ నారాయణ దేవరాజురంబాబు రవితేజ బాల ఓబులేసు రంగనాథ్ తదితరులుపాల్గొన్నారు

# సామాన్యుడి పుష్పక విమానం సైకిల్

**(03 జూన్ "ప్రపంచ సైకిల్ దినోత్సవం" సందర్భంగా)**

బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నో ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ, మన కుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలు రకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 03 జూన్ రోజున "ప్రపంచ సైకిల్ దినోత్సవం" లేదా "వరల్డ్ బైసికిల్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది.

**సుస్థిరాభివృద్ధి దిశగా సేక్లింగ్:**

శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా "ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

**సైకిల్ ఘన చరిత్ర:**

1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అను వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా"లవ్ఫమెషిన్" లేదా "స్విఫ్ట్‌వాకర్" అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900ల్లో మధ్య తరగతి/అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కిమీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీపరిశ్రమ నెలకొల్పారు.నేడు అన్ని వర్గాల,వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది.డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది, సైకిత్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్ పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆరోగ్యశ్రీ పేషంట్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ కి వినతి-డివైఎఫ్ఐ



**కర్నూలు జిల్లా :** కర్నూల్ నగరంలోని అనేక ప్రవేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ పేషంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటల్స్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మండల కార్యదర్శి ప్రకాష్ సహాయ కార్యదర్శి హరికిషన్ రెడ్డి కలిసి ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ ను పరిశీలించామని అక్కడ ఆరోగ్యశ్రీలో చేరిన రోగులకు ఉచితంగా వైద్యం అందించాల్సి ఉండగా రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఓమిని, కిమ్స్, శ్రీ చక్ర, అమేలియో, శ్రీ సహస్ర, యశోద గౌరీ గోపాల్ తదితర హాస్పిటల్స్ డివైఎఫ్ఐ బృందం రోగులతో మాట్లాడి వివరాలు సేకరించామని తెలిపారు. హార్ట్ సర్జరీ, ఆర్తో సర్జరీల కోసం జాయిన్ అయినా ఆరోగ్యశ్రీ పేషెంట్ల నుండి శ్రీ చక్ర, ఓమ్ని, గౌరీ గోపాల్ మరియు డెలివరీ పేషెంట్లను అమీలియా, శ్రీ సహస్ర, అమృత, యశోద హాస్పిటల్స్ ఒక్కొక్కరి కనీసం 10 వేల నుండి 80 వేల వరకు చికిత్సను పట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. కొన్ని హాస్పిటల్స్ మందుల పేరుతో ఎక్విప్మెంట్ పేరుతో మెడికల్ షాపుకు పంపి భారీగా బిల్లులు చేస్తే మరికొన్ని డైరెక్టుగా డబ్బులు కట్టించుకుంటున్నాయని తెలిపారు. సుయాన కలెక్టర్ గారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా ఆరోగ్యశ్రీ పేషెంట్లనుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోసారి మీటింగ్ పెట్టి డబ్బులు వసూలు చేసే హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# పేదలకు గ్రామాలలో 3 సెంట్లు

## పక్కాగృహాలు సంక్షేమఫలాలు అందించాలి సీపీఐ డిమాండ్

**తాడిపత్రి ప్రతినిధి: 03:**అర్హులైన పేదవాళ్ళందరికీ మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐమండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ సిపిఐ సీనియర్ నాయకుడు వై సూర్యనారాయణరెడ్డిఅద్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రము ఇవ్వడము జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలోచాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోఅర్థికఇబ్బందులతో జీవనము చేసుకుంటు అవస్థలు పడుచున్నారని ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించే అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర సిమెంట్ ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిక్షేత్రస్థాయిలో ఇంటింటీకీ సచివాలయము సిబ్బంది పరిశీలననివేశన స్థలాలు,లేని వారిని పక్కాగృహాలురానివారినిగుర్తించిఆన్ లైన్ అర్జీలను నమోదుచేసి అర్హులంధరికీ న్యాయము చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వడుగూరు మండలసమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాం.ఈకార్యక్రమములో సీపీఐ మండల సహయ కార్యదర్శి,పోలారంగ స్వామిరంగనాయకులు,సుధాకరగౌడు ఓబిరెడి ఆదినారాయణసుధాకరగౌడుబికరామాంజినేయులు,గోవిందు,సుధాకరరెడ్డి,పెద్దనాగేంద్ర,రామయ్య,సి.నాగేంద్ర,ఒంనారాయణ శంఖరవీరాంజినేయులు,రవిప్రసాద్ తదితరులు పాల్గోనడమైనది.





# ఇరుకు ఇండ్లలో ఇబ్బంది పడుతున్న పేదవారికి ఇండ్లు మంజూరు చేయండి సిపిఐ డిమాండ్

**అనంతపురం ప్రతినిధి: 03:**ఆత్మకూరు సీపీఐ మండలసమితి అద్వర్యములో ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయముదగ్గర సీపీఐమండలకార్యదర్శి నీలపాల రామకృష్ణ అధ్యక్షతనజరిగినది. సీపీఐ రాష్టసమితి పిలుపుమేరకు రాష్టవ్యాప్తంగా అన్నిమండల తహశీల్దార్ కార్యాలయములదగ్గర ఇంటిస్థలాలు కోసముదర్నా పిలుపు లోభాగంగా ఆత్మకూరు మండలతహశీల్దార్ కార్యాలయము వద్ద ధర్నాచేసి తహశీల్దార్ లక్ష్మీ నాయక్ కు వినతిపత్రము ఇవ్వడముజరిగింది.ఈసంధర్భంగా సీపీఐ నీళ్లపాల రామకృష్ణ.బండారు శివమాట్లాడుతూ ఆత్మకూరు మండల వ్యాప్తంగా గ్రామాలలో చాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోఅర్థికఇబ్బందులతో జీవనము చేసుకుంటు అవస్థలు పడుచున్నారు ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించే అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసిప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు కంకర సిమెంట్ ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిక్షేత్రస్థాయిలో ఇంటింటీకీ సచివాలయము సిబ్బంది పరిశీలననివేశన స్థలాలు,లేని వారిని పక్కాగృహాలురాని వారిని గుర్తించి ఆన్ లైన్ అర్జీలను నమోదుచేసి అర్హులంధరికీ అందించాలి,కూటమిప్రభుత్వము,హమీఇచ్చినసూఫర్ సిక్స్ ఫథకాలను తక్షణమే పేదప్రజలకు ఇవ్వాలి, ఉపాధీ హమీ పథకముపనిచేసినకూలీలందరికీ పెండింగ్ బిల్లులుఅందించాలి, ఉపాధీహమిపనిదినాలు 200 రోజులకుపెంచాలి, రోజువారి కూలి700రూ"పెంచాలి,పేదప్రజలంధరికి సంక్షేమఫలాలు అందించవలసిందిగాభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.ఈకార్యక్రమములో మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి లలితమ్మ, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, గోపాల్ నాయక్, తెలిసే నాయక్ ,నాగరాజు నాయక్ ,సీపీఐమండల నాయకులు రాముడు, ముత్యాలన్న ,నరసింహులు ,మల్లికార్జున, శివ, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు








# నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటిని నిర్మించి ఇవ్వాలి

**తహసిల్దార్ కార్యాలయం సిపిఐ ఆధ్వర్యంలో ఎదుట ధర్నా**
**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి**



**యాడికి జూన్ 2:** యాడికి అర్హులైన నిరు పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇంటిని నిర్మించి ఇవ్వాలని., ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని, డిమాండు చేస్తూ సోమవారం భారతకమ్యూ నిస్టు పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వల్ల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలాల దరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ సర్వే చేసి ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, మండల చేనేత కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న తాడపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, ప్రబోధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్ తో రైతు మృతి

**-బావి మోటర్ యొక్క స్టార్టర్ తీస్తున్న క్రమంలో విద్యుత్ షాక్కు గురైన రైతు అక్కడికక్కడే మృతి**



**చెన్నారావుపేట: 2 జూన్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామ సమీపంలోని కాల్ నాయక్ తండాలో విషాదం చోటు చేసుకుంది.తండాకు చెందిన బానోత్ బాలు అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.స్థానికుల సమాచారం ప్రకారం: ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లినట్లు, వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మోటార్ యొక్క స్టాటర్ తీసే క్రమంలో ఒక ఫేస్ వైరు తీసి మరో ఫేస్ వైరు తీస్తూ ఉండగా తన చేతికి ఒక ఫేస్ వైరు తాగడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మరణించాడు.సుమారు రాత్రి ఏడు గంటల సమయంలో సమీపంలోని ఇతర రైతు యొక్క వ్యవసాయ భూమిలో పల్టర్ కొడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెంది పడి ఉన్న బాలుని గమనించి కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.అదే తండాకు చెందిన మరో భద్రు అనే రైతు కొద్దిరోజుల వ్యవధిలోని వ్యవసాయ బావిలో పడి మృతి చెందడం మళ్లీ మరో రైతు విద్యుత్ షాక్ తో మరణించడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట:2 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జాతీయ జెండను ఎగరవేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి బాల్నే వెంకన్న మాట్లాడుతూ:నీళ్లు, నిధులు, నియామకాలన్న స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేసిందని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగించారని, ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికి కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, నూతన సొసైటీ చైర్మన్ చింతకంది వంశీ, మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య, మండల నాయకులు తుటి శ్రీను, మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, మండల మాజీ కో'ఆప్షన్ మెంబర్ గఫర్, కుసుమా నరేందర్, కందకట్ల సాంబయ్య, కొండవీటి ప్రదీప్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి, భానోత్ హరినాయక్, విజయరామ రాజు, నామిడ్ల సురేష్, మూడు రమేష్, సాధు నర్సింగరావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, కందికొండ విజయ్, ములుక సాంబయ్య, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, దేవ్ సింగ్, భూక్య శ్రీను, బోడ రవి నాయక్, మంద చిన్ను, రమేష్, జంగిలి కిరణ్, సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. జూన్.02.** : పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మరియు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా అదేవిధంగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు.ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారుగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు ఈ కార్యక్రమంలో పరకాల ఆత్మకూర్ దామెర నడికుడ మండలాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## జైహింద్ పూర్ పోడు భూములకోసం నిరసన తెలుపుతున్న రైతులను సందర్శించిన ఎమ్మెల్సీ దండే విట్టల్



**పెంచికల్ పేట్:జూన్ 02** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం లోని జాహింద్ పూర్ రైతులు గత 4రోజులు నుండి రాత్రింబవాళ్ళు పోడు భూములల్లో ఉంటూ నిరసన చేస్తున్న విషయం ఆర్టీ ఐ నిఘా దిన పత్రిక లో ప్రచురితమైన విషయమే తెలిసిందే.... ఆర్టీ ఐ నిఘా దిన పత్రిక కు స్పందన. జైహింద్ పూర్ రైతులనుఎమ్మెల్సీ దండే విట్టల్ సందర్శించి నిరసన విరవించాలని, రైతులను, ఫారెస్ట్ అధికారులు కు సూచించారు.రైతులు వారి బాధను కంటి తడి పెడుతూ ఎమ్మెల్సీ కి వివరించారు. ఎమ్మెల్సీ దండే విట్టల్ తో ఇంచార్జి రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పై అధికారులకు సూచించాలని తెలుపగా ఎమ్మెల్సీ డి ఎఫ్ తో చరవాణి ద్వారా మాట్లాడినారు.ఇట్టి విషయం నిత్యం వార్తలు ప్రచురిస్తున్నందునఎమ్మెల్సీ రైతులవద్దకు వెళ్లి, ఫారెస్ట్ అధికారులను సముదాయించిరైతులు, ఫారెస్ట్ అధికారులు రాత్రింబవాళ్ళు నిరసన బందు చేయాలని సూచించారు. ఇట్టి విషయం కలెక్టర్ తో మాట్లాడినమని, రేపు 10మంది రైతులు కాగజ్ నగర్ కార్యాలయానికి వచ్చి పోడు భూముల సమస్య పరిస్కారం చేసుకొనూటకు సమన్వయతో పరిష్కరించుకుందమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఫారెస్ట్ అధికారులు, రేంజ్ అటవీ అధికారి శ్రావణ్ కుమార్, ఎస్సై కొమరయ్య, పోలీస్ సిబ్బంది. కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: రాజ్ కుమార్ రెడ్డి

**ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు**



**నారాయణపేట: జూన్ 02** :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో వందలాదిమంది అమరులయ్యారని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు కంకణ బద్ధులై పని చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను రాజ్ కుమార్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ప్రతిఒక్కరూ తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సరబ్ నాగరాజు, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, మోహన్, రాఘవేందర్ గౌడ్, రంగయ్య గౌడ్, రాజప్పగౌడ్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నందుకుమార్, నాగురావు, అశోక్, శ్రీనివాస్, వెంకటరావు, నర్సింహులు, హరికృష్ణ ప్రభూజీ, స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి, మాస్టర్లు తిమ్మప్ప, అశోక్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఐఐటి ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరిలో 78 ర్యాంకు సాధించిన కరంటోత్ విఘ్నేష్



**చౌటుప్పల్ : జూన్ 2,** : ఏనగండి తండా చౌటుప్పల్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కరంటోత్ విఘ్నేష్ తండ్రి బాలాజీ ఈమధ్య వెలువడిన జేఈఈ అడ్వాన్స్డ్ ఐఐటి ఆల్ ఇండియా ఫలితాలలో ఎస్టి కేటగిరి లో 78వ ర్యాంకు సాధించి సంచలనం సృష్టించాడు. తనకు ఆల్ ఇండియా స్థాయిలో ఈ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని, తన తల్లిదండ్రుల సహకారం తో ఇది సాధ్యమైందని, ఈ ర్యాంకు సాధించడానికి సహకరించిన ప్రతి వారికి రుణపడి ఉంటానని విగ్నేష్ అన్నారు.ఈ సందర్భంగా వారి తండ్రి బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. మారుమూల తండా నుండి తన కుమారుడు అంత గొప్ప ర్యాంకు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

భవిష్యత్తులో తను ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని, ఇంత గొప్ప విజయం సాధించి తన కుమారుడు తమకు గొప్ప పేరు తీసుకొచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

## ప్రపంచంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిపే ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము. సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ : జూన్ 02,** :2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.లి ఈ క్రమంలో పారదర్శకమైన పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న ఆంకాక్షను వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జపాన్ కితాక్యూషూ మేయర్ కజుహిసా టక్యూచీ రాష్ట్ర అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించడంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలు అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు."దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఆ దిశగానే తెలంగాణ రైజింగ్ 2047 భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వచ్చే పదేళ్లలో 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాం. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపే ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు



కదిలాం. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకు వెళుతున్నాం" అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజా ప్రభుత్వ లక్ష్య సాధన కోసం ప్రధానంగా మహిళలు, రైతు సంక్షేమం, యువత, విద్య, వైద్య రంగాల్లో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరించారు. సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి సామాజిక తెలంగాణ నిర్మాణానికి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను, హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి మూసీ పునరుజ్జీవం పథకం, భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణాళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను తెలిపారు.శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధి, నిర్దేశిత లక్ష్యాలు సాధ్యమవుతాయని, ఆ లక్ష్యంతోనే పోలీసు యంత్రాంగాన్ని పటిష్టపరచడం, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యల కారణంగా దేశంలోనే తెలంగాణ పోలీసు అగ్రస్థానంలో నిలవడానికి కారణమైన వివరాలను ముఖ్యమంత్రి సవివరంగా తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వేదికగా మార్చుతూ, ప్రపంచవ్యాప్తంగా వందకుపైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు హాజరైన భారత్ సమ్మిట్ నిర్వహణ, తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో మన సంస్కృతి, చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటాలన్న లక్ష్యంతో 72 వ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ వంటి అంశాలను చెప్పారు. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్రానికి మద్దతుగా తెలంగాణ నిలిచింది. పహల్గామ్ దాడుల ఘటనలో భారత సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మద్దతుగా నిలిచిన అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మంది ప్రముఖులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పురస్కారాలను అందించారు. అలాగే, వివిధ కేటగిరీల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు గ్యాలంటరీ అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ జితేందర్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభనికి ముందే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలి

**విద్యాశాఖ అధికారిని నియమించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం**

**ఆసిఫాబాద్: జూన్ 2,**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ అధికారులు లేక అనేక ఇబ్బందులు పడాల్సిన దాపురించిందని ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈ ఓ) జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి,(బీఎండబ్ల్యూఓ) జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి (డిబి సిడబ్ల్యూ ఓ)జిల్లా ఉపాధి కల్పనాధికారి జిల్లా క్రీడా అధికారి( డీఎస్ఓ)జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డిఐఈ ఓ) ఇలా అనేక జిల్లా పోస్టులు ఖాళీలు ఉన్నాయి, అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అందరు కూడా ఇన్చార్జిలతో కొన సాగుతున్నాయి దీని ద్వారా జిల్లా యంత్రాంగం లో ఇంచార్జ్ పాలన ఉండడం ద్వారా ఆ శాఖలలో కావలసిన పనులు జరగడం లేదు, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి మంచిర్యాల జిల్లా నుంచి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు, విద్యార్థుల పట్ల పర్యవేక్షణ చేయడానికి అధికారి లేకపోవడంతో జిల్లాల విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది, ఇంకా కొన్ని శాఖలలో ఇన్చార్జి వ్యవస్థ ఉండడం ద్వారా ఆ ప్రభుత్వ శాఖ కుంటు బడిపోతుంది,అందుకని జిల్లా ఇన్చార్జి మంత్రి స్పందించి రెగ్యులర్ అధికారులని నియ మించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికా రులు(డి ఈఓ) నియ మించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టరేట్




కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో ఇన్చార్జిలుగా కొన సాగు తున్న అధికారులని వారి యొక్క సొంత శాఖలకు పంపించి రెగ్యులర్ అధికా రులని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కుందూరపు మంజుల తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర కీలకం

**సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం**
**పాల్గొన్న జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముడుపు ప్రభాకర్ రెడ్డి**

**ఆదిలాబాద్ జిల్లా** :ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముడుపు ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో అమరులైన పోరాట వీరులకు నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేని అన్నారు. అదేవిధంగా మాలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో సిపిఐ ముందుండి పోరాడిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జాతీయస్థాయిలో తీర్మానం చేసిన ఏకైక జాతీయ పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలోని అన్ని కలెక్టరేట్ల వద్ద ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహించిన ఘనత సిపిఐ పార్టీది



అన్నారు. మాలి తెలంగాణ ఉద్యమ దశలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సిపిఐ పార్టీ జాతీయ స్థాయిలో ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు తీర్మానం చేయడంతో వెయ్యి ఏనుగుల బలం వచ్చిందని పలు సందర్భాల్లో అన్నారని గుర్తు చేశారు. శ్రీకృష్ణ కమిటీ సమావేశంలో కూడా నాటి సిపిఐ శాసనసభ పక్ష నేత దివంగత కామ్రేడ్ గుండా మల్లేష్ పెద్దన్న పాత్ర పోషించారన్నారు. సకల వర్గాల పోరాటంతో సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు అన్నారు. నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని మరిచి మతతత్వ రాజకీయాలకు చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సెంటిమెంట్ తో గద్దెనెక్కిన టిఆర్ఎస్ (బిఆర్ఎస్) గత ప్రభుత్వం 10 సంవత్సరాలు గద్దెనెక్కి ప్రజలకు చేసిందేమీ లేదని, కేవలం కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని నట్టిట ముంచారన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్న పార్టీ కాంగ్రెస్ ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని అన్నారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తిగా ప్రజలందరూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా పోరాటాలు నిర్వహించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ ముడుపు నళిని రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుంటాల రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కామ్రేడ్ తబ్రెజ్ ఖాన్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ అమీనా బేగం, వ్యవసాయ

కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థాంగి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు నర్సింగరావు, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాందాస్, సిపిఐ నాయకులు స్వామి, సురేష్, ఆశన్న, మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల పుణ్యఫలం,మరెందరో విద్యార్థుల అమర బలిదానం తెలంగాణ స్వరాష్ట్రం

**తడ్కల్ పాఠశాల ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం**
**కేంద్ర ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్**

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 02** :సంగారెడ్డి కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్ప మాలలు సమర్పించి టెంకాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గేయం,తెలంగాణ రాష్ట్ర గేయాన్ని పటియించారు ఈ సందర్భంగా ప్రధాన అధ్యాపకులు వెంకటేష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ అని అన్నారు.ఈ రోజున హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలను జరుపుకుంటారని అన్నారు.దశాబ్దాలుగా (1969 నుంచి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలం గాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకు న్నారని అన్నారు.ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపా దనలతో 2013,జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాం గ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర





మంత్రిమండలి ఆమోదం లభించగా. 2014,ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో,ఫిబ్రవరి 20న రాజ్యసభలో ఆమోదం పొందిందని అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు,లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టిందని అన్నారు. 2014 మార్చి1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా,2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందని అన్నా రు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి చాలా సంవత్సరాల నాటి చరిత్ర ఉంది.తెలుగు మాట్లాడే సమాజం యొక్క ప్రత్యేక మైన భాషాపరమైన ఆందోళనలను పేర్కొంటూ తెలంగాణ వాసులు 1952 నుంచి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదిం చబడిన తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రంగా అవతరిం చిం దని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రంలో ప్రభుత్వ సెలవుదినంగా పరిగణిస్తారు.తెలుగు మాట్లాడే ప్రజ లకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడిన అనేక మంది తెలుగువారి త్యాగాలను స్మరించుకోవడానికి, తెలంగాణ ఆవి ర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్ర మంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు తట్టి సావిత్రి, గంగామణి, ఉపాధ్యాయిని శ్రీ వాణి, అశ్విని,ఉపాధ్యాయులు ప్రమోద్,శ్రీనివాస్,అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి,గుర్రపు సత్యనారా యణ,తొమ్రే బాలప్ప,తట్టి వీరేశం, అంగన్వాడి టీచర్ విట బా యి,ఆయమ్మ మాణిక్యమ్మ,ఆశా వర్కర్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కనుకరించని మండల అధికారులు

**జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**
**త్వరలోనే ప్రజా వాణిలో ఫిర్యాదు చేస్తూ ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని మీడియాతో మాట్లాడిన మౌల్కర్ జీవనా**

**సిర్పూర్ టౌన్:జూన్ 2,** జిల్లా ప్రతినిధి కబీర్ అహ్మద్ పెంకుటి గుడిసె పొరక తడిక గోడల్లో ఎండకు మాడుతూ,వానకు తడు స్తూ విష పురుగుల భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటు గత30 సంవత్స రాల నుండి నివసిస్తున్న మౌల్కర్ జీవనా కుటుం బం,కొమురంభీం ఆసిఫా బాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల జై భీమ్ నగర్ కాలనీకి చెందిన మౌల్కర్ జీవనా ఉండడానికి ఇల్లు లేక గత 30 సంవత్సరాల క్రితం పెంకుటి పూరి గుడిసె ఏర్పాటు చేసుకొని పొరక తడక గోడలు ఆసరా చేసు కుని ఎండకు మాడుతూ, వానకు తడుస్తూ,విష పురుగుల భయం గుప్పెట్లో బిక్కు బిక్కు మంటు జీవిస్తున్నామని వారి ఇంటి ఆర్థిక పరిస్థితిని



మీడియా దృష్టికి తీసుకువచ్చిన మౌల్కర్ జీవనా వారు మాట్లాడుతూ! నేను ఎస్సీ మాల వర్గానికి చెందిన నిరుద్యోగ ఒంటరి మహిళ ని,నిరుపేద కుటుంబం ఇంటి ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఉపాధి కరువై జీవితం భారమై కుటుం బాన్ని పోషించుకోవడానికి ఎన్నో అవస్థలు పడుతు న్నానని అన్నారు. ఇంటి ఆత్మగౌరవం కోసం ఉండ డానికి ఇల్లు కూడా సరిగా లేని పరిస్థితి దాపు రించిం దని అన్నారు.ఇంటి స్థలము ఉండి ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అధి కారుల నిర్లక్ష్యంతో ఇంది రమ్మ ఇల్లు మం జూరుకు కూడా నోచుకోలేదని ఆవే దన వ్యక్తంచేశారు. నాలా ంటి పేదలు నాతో పాటు ఎందరో అర్హులుగా ఉన్న వ్యవసాయ భూము లు,మంచి ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు మంజూరు చేశారని దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్,అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి ఆత్మగౌరవం కాపాడాలని వేడుకున్నారు.ప్రస్తుతం సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూ రు కోసం జిల్లా పాలన అధికారికి ప్రజా ఫిర్యాదు చేస్తున్నానని, అన్నారు. త్వరలోనే నా యొక్క ఇంటి ఆర్థిక పరిస్థితి సమస్యను ముఖ్య మ ంత్రి, మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్తానని మీడియాతో మాట్లాడారు.

# ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్: జూన్ 02,**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఈరోజు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాసనమండలిఉపాధ్యక్షులు డా.బండ ప్రకాష్ ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ శ్రీనివాస్ రావు, డీఎఫ్ఓ నీరజ్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అన్ని శాఖల అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఆసిఫాబాద్,సిర్పూర్(టి) రెండు నియోజకవర్గాలోని అన్ని శాఖల కార్యాలయా ల్లో అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో,న్యాయమూర్తి అజయ్ ఉల్లం,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రహీముద్దీన్,పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో, పి. సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం జిల్లా అధికారులు మాట్లాడు తూ! జూన్ 2014 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడిందని నేటితో 11



సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అభివృద్ధి చెందడంలో రాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని ఉన్నారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో కొమురం భీం జిల్లాకు మంచి పేరు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డీఎస్పీ వెంకటేశ్వర్లు



**కల్వకుర్తి:జూన్ 2,**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ తల్లీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున,ఎస్సై లు మాధవ రెడ్డి,రాంచందర్ జి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గోవుల అక్రమ రవాణాను నిలిపివేయాలని ఖేడ్ డీఎస్పీ కి వినతి పత్రం

**నారాయణఖేడ్ శ్రీరామ్ సేన గో రక్ష దళ్**

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 02 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో గోవుల అక్రమ రవాణా వేల సంఖ్యలో జరుగుతున్న అక్రమ రవాణాను నిలిపివేయాలని శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డిఎస్పి కార్యాల యంలో బీఎస్పీని వినతి పత్రాన్ని అందిం చడం జరిగింది. గోవులను అక్రమంగా తరలించిన వారిపై కఠిన తరమైన శిక్షలను విధించాలని రాబోయే బక్రీద్ పండగ సందర్భంగా వేల సంఖ్యలో గోవుల అక్రమ రవాణా జరుగుతుందని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి పరుగు రాష్ట్రమైన కర్ణాటక బీదర్, జహీరాబాద్ కబేళాలకు తరలించడం జరుగుతుందని అన్నారు.గోసంపద నశించినట్లయితే మానవజాతి మనుగడ కొనసాగడం కఠిన తరం అవుతుందని అందుకే ఈ అక్రమ రవాణాను పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి గో అక్రమ రవాణాను నిలిపివేయాలని డీఎస్పీని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శ్రీ రామ్ సేన నాయకులు రజనీకాంత్,సాయిరాం, ప్రశాంత్,రవికుమార్, సుధాకర్,సతీష్ కుమార్,ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పొందిన కొండగుర్ల కమలాకర్ కు సన్మానం



**ఆదిలాబాద్ : జూన్ 2,**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో గౌరవ డాక్టరేట్ పొందిన కొండగుర్ల కమలాకర్ కు అభినందన సమావేశం నిర్వహించారు. సిపిఐ నాయకులు కమలాకర్ ను శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కమలాకర్ విద్యార్థి దశలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) లో పనిచేశారన్నారు. ఉన్నతంగా చదువుకొని సమాజా భివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు. నేటి విద్యార్థి యువకులకు ఆదర్శమన్నారు. సమాజా అభివృద్ధికి కృషి చేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో కమలాకర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సిపిఐ నాయకులు కోరారు.ఈ సందర్భంగా కమలాకర్ సిపిఐ నాయకులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ ము డుపు నళిని రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు కామ్రేడ్ కుంటాల రాములు, కామ్రేడ్ తబ్రెజ్ ఖాన్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ అమీనా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థాంగి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు నర్సింగరావు, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాం దాస్, సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు

**-నివాళ్లులర్పించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట: 2 జూన్** వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజక వర్గంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీ య జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో రాజమత అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ నేలని, సంస్కృతిని, చరిత్రని, సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అవతరించిన మహనీయురాలు, మహారాణి, మాల్వా సామ్రాజ్య రాజమాత. అహల్యా బాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాల వేసి వందనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), శీలం సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష – అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జిల్లా యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, నూనె రంజిత్,చిలువేరు అన్వేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్, బిజెపి కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, బిజెపి నాయకులు ముత్యాల శ్రీనివాస్, రాజు, తప్పెట్ల సతీష్, రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు.. పదవి నుంచి తప్పుకోనున్న బిన్నీ..!

# తాత్కాలిక చైర్మన్‌గా రాజీవ్ శుక్లాకు ఛాన్స్..!



భారత క్రికెట్ నియంత్రణ బోర్డు అధ్యక్షుడి రోజర్ బిన్నీ తప్పుకోనున్నట్లు తెలుస్తున్నది. ఆయన స్థానంలో జులై తాత్కాలిక అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నది. ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ వయసు జులై 19 నాటికి ఆయనకు 70 సంవత్సరాలు నిండనున్నాయి. అయితే, బీసీసీఐ నిబంధనల ప్రకారం.. అధ్యక్ష పదవికి గరిష్ట వయోపరిమితి 70 సంవత్సరాలు కాగా.. నిబంధనల మేరకు ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి రానున్నది. దాంతో ఖాళీని భర్తీ చేసేందుకు 65 ఏళ్ల శుక్లా మూడు నెలల పాటు అవకాశాలున్నాయి. సెప్టెంబర్‌లో జరిగే వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా రాజీవ్ శుక్లాకు 66 ఏళ్లు నిండుతాయని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దాంతో ఆయన అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ పడే అవకాశాలున్నాయి. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. బీసీసీఐ అధ్యక్షుడి వయస్సు 70 ఏళ్లు మించకూడదు. అలాగే 2021లో బీసీసీఐ 90వ ఏజీఎం తర్వాత ఒక ప్రకటనలో 'మ్యాచ్ అధికారులు, అసోసియేట్ సభ్యుల వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. అయితే అది వారి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. రోజర్ బిన్నీ అక్టోబర్ 2022లో బీసీసీఐ 36వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. గంగూలీ తన మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోగా.. బిన్నీ ఒక్కడే పదవికి పోటీపడ్డారు. బిన్నీ బీసీసీఐ అధ్యక్షుడైన తర్వాత.. భారత్ రెండు పరిమిత ఓవర్ల ఫార్మాట్ ఐసీసీ టోర్నమెంట్‌లను గెలుచుకుంది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్, 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. చారిత్రాత్మక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కూడా బిన్నీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో మొదలైంది. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యం లభించింది. ఆటగాళ్ల జీతకాలు సైతం పెరిగాయి. టీమిండియా సీనియర్లు సైతం డొమెస్టిక్ క్రికెట్ ఆడేలా కఠిన చర్యలు తీసుకుంది బీసీసీఐ. ఇక రోజర్ బిన్నీ విషయానికి వస్తే.. 1983 ప్రపంచ కప్ విజేత జట్టులో కీలక సభ్యుడు. ఆల్ రౌండర్ బిన్నీ 27 టెస్ట్ మ్యాచ్‌లు, 72 వన్డేల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ మ్యాచుల్లో 47 వికెట్లు పడగొట్టాడు. ఐదు హాఫ్ సెంచరీల సహాయంతో 830 పరుగులు చేశాడు. 72 వన్డేల్లో 77 వికెట్లు పడగొట్టాడు. హాఫ్ సెంచరీ సహాయంతో 629 పరుగులు చేశాడు. భారత్ తొలి వన్డే ప్రపంచ కప్ (1983) గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 1983 ప్రపంచ కప్‌లో టీమిండియా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. వరల్డ్ కప్‌లో 18 వికెట్లు పడగొట్టాడు. బిన్నీ గతంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా పని చేశారు.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు.



వారంలో తొలిరోజు దేశీయ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై సైతం పడింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ భారీగా నష్టపోయినా.. ఆ తర్వాత స్వల్పంగా మెరుగపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,214.42 నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,654.26 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,474.26 పాయింట్లకు పెరిగింది. చివరకు 77.26 పాయింట్ల నష్టంతో 81,373.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 34.10 పాయింట్లు పతనమై.. 24,716.60 వద్ద స్థిరపడిందిప్రకటన..ట్రేడింగ్‌లో దాదాపు 2,065 షేర్లు లాభపడగా.. 1,903 షేర్లు పతనమయ్యాయి. అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, ఎటర్నల్, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్ప్ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. హీరో మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా స్టీల్ తదితర సంస్థలు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ ఒక్కొక్కటి 2 శాతం లాభపడ్డాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మెటల్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌కా ప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం వృద్ధిని నమోదు చేసింది.


# త్వరలో ముగియనున్న ఉచిత ఆధార్

## అప్‌డేట్ గడువు.. అప్‌డేట్ చేసుకోండిలా




నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం .దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి 2025 జూన్ 14 వరకు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఉడాయ్ ఇచ్చిన గడువు మరో పది రోజుల్లో ముగియనుంది. ఇప్పటికీ వివరాలు అప్‌డేట్ చేసుకోని వారు ఉడాయ్ అధికార వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోండిలా..పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు. ఇక గడువు ముగిసిన అనంతరం అప్‌డేట్‌తో పాటు ఫొటో, నివాసం, ఇతర మార్పులు, చేర్పులు చేసుకునేందుకు విధిగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

## రూ.2వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన..



రూ.2వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం కీలక ప్రకటన చేసింది. వెనక్కి తీసుకున్న రూ.2వేల నోట్ల ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వ్ బ్యాంక్‌కు చేరలేదని పేర్కొంది. ప్రస్తుతం రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్దే ఉన్నాయని పేర్కొంది. నోట్ల రద్దు తర్వాత రిజర్వ్ బ్యాంక్ 2016 నవంబర్ 8న రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బ్లాక్ మనీ, అవినీతి, నకిలీ కరెన్సీకి బ్రేకులు వేసేందుకు కేంద్ర నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. నోట్ల రద్దుతో వచ్చే కరెన్సీని కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం రూ.2వేల నోట్లను తీసుకువచ్చింది. మహాత్మా గాంధీ సిరీస్ నోట్లలో భాగంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో నోట్లను విడుదల చేసింది. దేశ అవసరాలకు సరిపడా ఇతర డినామినేషన్‌ల కరెన్సీ నోట్లు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం రూ.2వేల నోట్లను 19 మే 2023న ఆర్‌బీఐ రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. వెనక్కి తీసుకున్న సమయంలో చెలామణిలో రూ.3.56లక్షల విలువ రూ.2వేల నోట్లు ఉన్నాయి. ఆ తర్వాత రూ.2000 నోట్లు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం 2023 అక్టోబర్ 7 వరకు ఛాన్స్ ఇచ్చింది. అయితే, ఆర్‌బీఐ ఆఫీసుల్లో ఈ నోట్లను మార్చుకుని తమ అకౌంట్లల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం ఇప్పటికీ అవకాశం ఉందని.. దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్‌బీఐ కేంద్ర కార్యాలయాల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉందని చెప్పింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను రూ.2వేల నోట్లను పోస్టాఫీసుల్లోనూ మార్చుకోవచ్చని చెప్పింది.

# కొంచెం కొత్తగా ఆలోచిద్దాం




రోజులు మారిపోయాయి. ఒకప్పటితో పోల్చితే మదుపరులకు పెట్టుబడికున్న అవకాశాలూ పెరిగిపోయాయి. సంప్రదాయ పెట్టుబడుల స్థానంలో ఇప్పుడు హైటెక్ పెట్టుబడులు వస్తున్నాయి. నేటి తరం వీటిపై మరింతగా దృష్టి సారిస్తే గొప్ప ప్రయోజనాలనే అందుకోవచ్చు. మరి వాటిలో..ఏఐ ఆధారిత ఈటీఎఫ్‌లు ఎక్సేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లో పెట్టుబడుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, ఆటోమేషన్ తదితర కాబట్టి ఏఐ ఫోకస్డ్ ఈటీఎఫ్‌లను ఎంచుకోవడం ఉత్తమమే.క్రిప్టో సిప్స్ బిట్‌కాయిన్ వంటి ప్రధాన క్రిప్టోకరెన్సీల్లో సిస్టమ్యాటిక్ మంత్లీ ఇన్వెస్ట్‌మెంట్స్ (సిప్).. యువతరానికి బాగా కలిసిరాగలవని మెజారిటీ నిపుణుల అంచనా. దీర్ఘకాలంలో సంపద సృష్టికీ ఇవి దోహదం చేయగలవు.గ్రీన్ బాండ్లు, డిజిటల్ గోల్డ్ రెన్యువబుల్ ఎనర్జీ, సస్టెయినబుల్ ప్రాజెక్టుల్లో ఫండింగ్ చేసే గ్రీన్ బాండ్లనూ మదుపరులు తమ పెట్టుబడులకు ఎంచుకోవచ్చు. అలాగే యూపీఐ యాప్స్ ద్వారా సూక్ష్మ పెట్టుబడులనూ అనుసరించవచ్చు. పీర్-టు-పీర్ లెండింగ్ సాధనాలనూ పరిశీలించవచ్చు.

## సెప్టెంబర్ 30 నుంచి మహిళల వరల్డ్ కప్.. పూర్తి షెడ్యూల్ ఇదే..!




ఐపీఎల్ మజాను ఆస్వాదిస్తున్న అభిమానులకు మరో గుడ్‌న్యూస్. మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. ఇరుదేశాల్లో మెగా టోర్నీ జరిపేందుకు ఐసీసీ సన్నాహకాలు చేపట్టిన ఐసీసీ సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇరుదేశాల్లో ఐదు వేదికలపై 13వ ఎడిషన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఉంటాయని తెలిపింది. ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు నువ్వా నేనా అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదే శ్‌తో భారత జట్టు తలపడన ంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతాయి. రెం డు రోజుల విరామం అనంత రం నవంబర్ 2 న జరుగబో యే ఫైనల్‌తో ఎవరో తేలిపోనుందని ఐసీసీ చెప్పింది.

# ముగింపు వేడుకల్లో స్వరమాంత్రికుడు..

## 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతిబింబించే గీతాలు.




ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ అవతరించే సమయం వచ్చేసింది. తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్‌ల మధ్య ఫైనల్ ఫైట్ జరుగనుంది. సో.. మంగళవారం నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్లు టైటిల్ కోసం సర్వ శక్తులు ఒడ్డడం ఖాయం. కాబట్టి.. మ్యాచ్ కంటే ముందు ముగింపు వేడుకల్ని( అట్టహాసంగా జరపాలని బీసీసీఐ, ఐపీఎల్ నిర్వాహకులు భావిస్తున్నారు. ఆనవాయితీ ప్రకారం సెలబ్రిటీ గాయకులను రప్పించి.. వాళ్లతో ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈసారి బాలీవుడ్ సింగర్ శంకర్ మహదేవన్( క్లోజింగ్ సెరమొనీ కచేరీకి నేతృత్వం వహించనున్నాడు. ఐపీఎల్ ఫైనల్‌ను వీక్షించేందుకు భారత త్రివిధ దళాధిపతులు ఫైనల్‌కు విచ్చేయన్నారు. ఈ నేపథ్యంలో ముగింపు వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' దేశ భక్తిని ప్రతిబింబించే పాటలకు ప్రాధాన్య ఇవ్వాలని బీసీసీఐ భావించింది. అందుకే.. స్వర మాంత్రికుడు శంకర్ మహదేవన్‌ను పురమాయించింది భారత బోర్డు. మంగళవారం ఆయన తన కుమారులు శివం మహదేవన్, సిద్ధార్థ్ మహదేవన్‌లతో కలిసి దేశభక్తి పాటలు ఆలపించనున్నాడు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన హెన్రిచ్ క్లాసెన్





దర్బన్: సౌతాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దక్షిణాఫ్రికా జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా అతను ఆడాడు. అయితే ఇటీవల ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్.. అతన్ని సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తప్పించింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి దూరం కావాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. 2024 జనవరిలో అతను టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. దక్షిణాఫ్రికా తరపున నాలుగు టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20 మ్యాచ్‌లు అతను ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించానని, ఇది తనకు విషాదకర దినమని క్లాసెన తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. ఈ నిర్ణయం తీసుకునేందుకు తనకు చాలా సమయం పట్టిందన్నాడు. తన కుటుంబం గురించి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నాడు. టీ20 క్రికెట్‌లో క్లాసెన్ విధ్వంసకర బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే టీ20 కెరీర్‌ను పొడిగించాలని అతను నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడాడు. ఇక మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో సియాటెల్ ఆర్కాస్ తరపునఆడేందుకు అతను కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. ద హండ్రెడ్ టోర్నీలో అతను మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడనున్నాడు.

## వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్





మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2015, 2019 సంవత్సరాల్లో వరల్డ్‌కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో అతను సభ్యుడిగా ఉన్నాడు. తక్షణమే వన్డేల నుంచి వైదొలుగుతున్నట్లు అతను ఇవాళ ప్రకటించాడు. వన్డే క్రికెట్‌ను ఇక ఆడలేనన్నాడు. ఆస్ట్రేలియా తరపున అతను మొత్తం 149 వన్డేలు ఆడాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా.. టీ20లకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలన్న ఆసక్తిని కూడా అతను వెల్లడించాడు. మ్యాక్స్‌వెల్ వయసు 36 ఏళ్లు. అయితే అతను ఇంకా టెస్టు క్రికెట్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించ లేదు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌లో ఆసీస్ ఓడిన తర్వాత ఆ జట్టు ప్లేయర్ స్టీవన్ స్మిత్ వన్డేలకు వీడ్కోలు పలికారు. ఆ బాటలోనే మ్యాక్స్‌వెల్ అడుగులు వేశారు. ఫైనల్ వర్డ్ పోడ్‌కాస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను వన్డే రిటైర్మెంట్‌కు చెందిన ప్రకటన చేశారు. 2022లో తన కాలు విరిగిన తర్వాత సమస్య ఎక్కువైందని, ఇక తాజా చాంపియన్స్ ట్రోఫీలో ఆ సమస్య మళ్లీ పెరిగినట్లు చెప్పారు. వన్డేల్లో మ్యాక్స్‌వెల్ రికార్డు అద్భుతంగా ఉంది. 149 వన్డేల్లో అతను 3990 రన్స్ చేశాడు. బ్యాటింగ్ యావరేజ్ 33.81గా ఉన్నది. ఇక 47.32 సగటుతో అతను 77 వికెట్లు తీసుకున్నాడు.

## కార్లసన్‌పై గుకేశ్ స్టన్నింగ్ విక్టరీ.. వరల్డ్ నెంబర్ 1 అసహనం.




స్టావెంజర్: ప్రపంచ చాంపియన్ డీ గుకేశ్ నార్వే చెస్ టోర్నీలో స్టన్నింగ్ విక్టరీ కొట్టాడు. స్టావెంజర్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో .. వరల్డ్ నెంబర్ 1 మ్యాగ్నస్ కార్లసన్‌పై క్లాసికల్ గేమ్‌లో విజయం సాధించాడు. నార్వే చెస్ టోర్నీ ఆరవ రౌండ్‌లో గుకేశ్ ఆ విక్టరీ నమోదు చేశాడు. అయితే గేమ్ ముగిసిన తర్వాత కార్లసన్.. అసహనంతో బల్లను గట్టిగా గుద్దాడు. దీంతో చెస్ వుడెన్ పీస్‌లు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ తర్వాత గుకేశ్ ఇష్టం లేనట్లుగా షేక్ హ్యాండ్ ఇచ్చాడు. తేరుకున్న కార్లసన్ మళ్లీ టేబుల్‌పై పావులను అమర్చే ప్రయత్నం చేశాడు. కార్లసన్ ఓటమిని ఎదుర్కోవడం చాలా అరుదైన అంశం. 100కు 99 సార్లు ఆ మ్యాచ్‌లో ఓడిపోయే అవకాశం ఉందని, కానీ లక్కీగా ఆ మ్యాచ్‌ను గెలిచినట్లు గుకేశ్ తెలిపాడు. గత ఏడాది డిసెంబర్‌లో వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ నిర్ణయాత్మక గేమ్‌లో చైనీస్ ప్లేయర్ డింగ్ లీరెన్‌పై గుకేశ్ ఇదే తరహాలో విక్టరీ కొట్టాడు. నార్వే గ్రాండ్‌మాస్టర్‌పై క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ గెలవడం ఇదే మొదటిసారి. కార్లసన్‌పై విజయం సాధించిన రెండో భారతీయ ప్లేయర్‌గా 19 ఏళ్ల గుకేశ్ నిలిచాడు. గతంలో రమేశ్‌బాబు ప్రజ్ఞానంద చేతిలో ఆయన ఓటమి చవిచూశాడు.


## కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై కేసు నమోదు




టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరుని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. కాగా, కోహ్లీకి చెందిన ఈ బప్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్ల రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించిన నిర్మాత ఏఎం రత్నం..
# టికెట్ల ధరల పెంపు, అదనపు షోల కోసం రిక్వెస్ట్..!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు. ఈ మూవీ జూన్ 12న విడుదల కానున్నది. ఈ క్రమంలో మూవీ నిర్మాత ఏఎం రత్నం తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించారు. హరిహర వీరమల్లు టికెట్ ధరల పెంపుతో పాటు అదనపు షోల అనుమతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించాలని ఏఎం రత్నం కోరారు. ఈ మేరకు ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్‌ను కలిసి లేఖను సమర్పించారు. ఏపీ డిప్యూటీ సీఎం సూచనల మేరకు నిర్మాత ఫిల్మ్ చాంబర్‌ను సంప్రదించారు.ఇదిలా ఉండగా.. ఇటీవల థియేటర్ల మూసివేత వ్యవహారం విషయంలో పెద్ద రగడ జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టికెట్ల ధరల పెంపు కోసం వ్యక్తిగతంగా రావొద్దని స్పష్టం చేశారు. తన సినిమా టికెట్ల ధర పెంపు కోసమైనా ఫిల్మ్ చాంబర్ ద్వారానే రావాల్సిందేనన్నారు. అలా వస్తేనే సినిమా పరిశ్రమలో ఐక్యత పెరుగుతుందని.. హరిహర వీరమల్లు మూవీ అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలన్నారు. ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలని సూచించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో అందరూ సమానమే. నిర్మాత

వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమ న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు చూపించలేదన్నారు.వ్యాఖ్యలు చేశారు. టికెట్ల ధరల పెంపు కోసం టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచన చేస్తామని.. ఎలా పడితే అలా కాకుండా నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ క్రమంలోనే నిర్మాత ఏఎం రత్నం ఫిల్మ్ ఛాంబర్‌ని ఆశ్రయించారు.పవన్ కల్యాణ్ హీరోగా చారిత్రక నేపథ్యంలో భారీ యాక్షన్ అడ్వెంచర్‌గా హరిహర వీరమల్లు మూవీని తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రానుండగా.. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. తొలి పార్ట్ ఈ నెల 12 విడుదల కానున్నది. ఇప్పటికే మూవీకి సంబంధించిన పాటలు విడుదలవగా.. భారీ స్పందన లభిస్తున్నది. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు మూవీపై అంచనాలను పెంచేశాయి. ఈ మూవీలో పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్నది. బాబీ డియోల్, సత్యరాజ్, జిషు సేన్ గుప్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## కన్నడ భాషపై వివాదం.. కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన కమల్ హాసన్

తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ నిర్ణయంపై కమల్ హాసన్ తాజాగా కర్ణాటక హైకోర్టు ను ఆశ్రయించారు.తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా పిటిషన్ దాఖలు చేశారు. సినిమా విడుదలను అడ్డుకోవద్దని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు శాఖ, చలనచిత్ర వాణిజ్య సంస్థలను ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఇంతకీ ఏం జరిగిందంటే..?కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు.



ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు.'థగ్‌లైఫ్'పై కర్ణాటకలో నిషేధంకర్ణాటక రక్షణ వేదికతో పాటు పలు ప్రజా సంఘాలు కమల్ హాసన్ వ్యాఖ్యలపై భగ్గుమన్నాయి. ఈ నెల 30లోగా కమల్‌హాసన్ క్షమాపణలు చెప్పకపోతే 'థగ్‌లైఫ్'ను బహిష్కరిస్తామని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అల్టిమేటం జారీచేసింది. అందుకు అనుగుణంగానే మే 30న కేఎఫ్‌సీసీ తన నిర్ణయాన్ని ప్రకటించింది. తాము విధించిన డెడ్‌లైన్ ముగిసినా కమల్‌హాసన్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో 'థగ్‌లైఫ్' చిత్రాన్ని బ్యాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయం తీసుకుంది.తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కమల్ హాసన్ మరోవైపు తాజా వివాదంపై క్షమాపణ చెప్పడానికి కమల్‌హాసన్ నిరాకరించారు. తప్పు చేస్తేనే తాను క్షమాపణలు చెబుతానని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 'గతంలో కూడా నా మీద ఇలాంటి బెదిరింపులు చాలానే వచ్చాయి. తప్పుచేయని పక్షంలో నేను అస్సలు క్షమాపణలు చెప్పను. ఇది నా జీవన విధానం. నేను ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని, చట్టాన్ని నమ్ముతాను. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అని కమల్‌హాసన్ స్పష్టం చేశారు. మణిరత్నం డైరెక్ట్ చేసిన 'థగ్‌లైఫ్' జూన్ 5న విడుదలకానుంది.

## తప్పుగా అర్ధం చేసుకుంటున్నారు అది
# మీ ఖర్మ.. రాజేంద్ర ప్రసాద్ కామెంట్స్



ఇటీవల రాజేంద్ర ప్రసాద్ కాంట్రవర్సీస్‌కి కేరాఫ్ అడ్రెస్‌గా నిలుస్తున్నాడు. పలు ప్రెస్ మీట్‌లు, సినిమా ఈవెంట్లలో ఆయన చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపుతున్నాయి. తాజాగా జరిగిన ఎస్వీకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గోన్న ఆయన మాజీ మంత్రి రోజాపై కూడా సంచలన కామెంట్స్ చేశారు. ఏమే నిన్ను కూడా నేనే హీరోయిన్‌ను చేశాను కదా అని కాంట్రవర్షియల్ కామెంట్స్ చేశారు. అలానే ఆలీని తీవ్ర పదజాలంతో మాట్లాడారు. దీనిపై నెటిజన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకుంత నోటి దురుసు అంటూ మండిపడుతున్నారు. ఈ క్రమంలో రాజేంద్ర ప్రసాద్ స్పందించారు.నేను అందరితో సరదాగా ఉంటాను వాళ్ళు కూడా నాతో సరదాగా ఉంటారు. ఈ మధ్య కొన్ని ఈవెంట్లలో వాళ్ళు.. నావాళ్ళు అనే ఉద్దేశంతో పొరపాటున అనేసిన కొన్ని మాటలను కొందరు తప్పు అని అంటున్నారు. నేను ఇలాగే ఉంటాను.. నేనేంటో అందరికీ తెలుసు. సరదాగా ఫ్లోలో అనేసిన మాటలను తప్పుగా అర్థం తీసుకోవడం అది మీ సంస్కారం అని చెప్పుకొచ్చారు. ఈ మధ్య కొన్ని ఫంక్షన్లలో నేను ఏదైనా మాట్లాడుతుంటే తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అది మీ కర్మ. మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. నేనేం చేయలేను. తప్పుగా అర్థం చేసుకుంటే అది మీ సంస్కారం. నేను అయితే ఇలాగే ఉంటాను. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతుంటా అని చెప్పుకొచ్చారు.నాతో అందరు నటీనటులు సరదాగా ఉంటారు. వారికి అన్ని విషయాలు చెబుతాను. కొత్త ఆర్టిస్టులకి నాకు ఏమి తేడా ఉండదు. నాకు కాస్త ఎక్స్‌పీరియన్స్ ఎక్కువ అంతే. ఈ మధ్య నేను పరిచయం చేసిన హీరోయిన్, యాక్టర్ గురించి మాట్లాడితే వాటి గురించి కూడా తప్పుగా అనుకున్నారు. నేను ఇలానే ఉంటాను. ఎందుకంటే అన్నయ్యని కాబట్టి అని చెప్పుకొచ్చారు రాజేంద్ర ప్రసాద్. రాజేంద్ర ప్రసాద్ ఉపయోగించిన భాష పట్ల అభ్యంతరం వ్యక్తం అయ్యింది. ఆయన వయసుకు ఆ విధంగా మాట్లాడటం సరికాదని సామాన్యులు సైతం అంటున్నారు.

## మరోసారి వేణు స్వామితో పూజలు చేయించుకున్న జూనియర్ సమంత


జూనియర్ సమంతగా పేరు తెచ్చుకున్న అషూ రెడ్డి పలు టీవీ షోలతో పాటు సోషల్ మీడియాతో మంచి పేరు ప్రఖ్యాతలు అందుకుంది. బిగ్‌బాస్ సీజన్ 3 సహా, బిగ్‌బాస్ నాన్‌స్టాప్‌లో కూడా పాల్గొని ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ ముద్దుగుమ్మ పలు టీవీ షోలు, సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా ఉంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి గ్లామర్ డోసు చాలా ఎక్కువగానే ఉంటుంది. రామ్ గోపాల్ వర్మతో కలిసి అషూ రెడ్డి చేసిన ఇంటర్వ్యూ అయితే కాక రేపింది. ఏదో ఒక విధంగా అషూ రెడ్డి అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది.అయితే ఈ బ్యూటీకి కాస్త దైవ చింతన ఉంది. పలు సందర్భాలలో గుళ్లకి వెళ్లి పూజలు చేస్తుంది. వాటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. మరోవైపు గతంలో పలు సార్లు



వేణు స్వామిని కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించింది . అయితే ఈసారి ప్రముఖ కామాఖ్య ఆలయంలో అషూ రెడ్డి పూజలు చేయించుకోవడం చర్చనీయాంశంగా మారింది. సెలబ్రిటీలకు జాతకాలు చెబుతోన్న వేణు స్వామి వారికి ఏమైనా దోషాలు ఉంటే పరిహారంగా పూజలు నిర్వహిస్తుంటారు. ఆయన దగ్గర టాప్ హీరోయిన్స్ కూడా పూజలు చేయించుకున్నారు.తాజాగా అస్సాం లోని ప్రముఖ కామాఖ్య ఆలయాన్ని దర్శించుకున్న అషూ రెడ్డి అక్కడ ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామితో కలిసి ప్రత్యేక పూజలు చేసింది. అనంతరం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఇవి ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఇక ఇదిలా ఉంటే అషూ రెడ్డి ఈ మధ్య తన సోషల్ మీడియాలో షాకింగ్ విషయం వెల్లడించింది. తాను బ్రెయిన్ సర్జరీ కోసం ఆసుపత్రిలో జాయిన్ అయినప్పటి నుంచి శస్త్రచికిత్స చేసేముందు, చేసిన తర్వాత తాను ఎదుర్కొన్న పరిస్థితుల గురించి చూపించింది. సర్జరీ కోసం తన హెయిర్ కూడా కాస్త షేవ్ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

## కమల్ వివాదంలో ఇరుక్కున్న శివరాజ్ కుమార్
# అప్పుడు చప్పట్లు కొట్టలేదంటూ వివరణ

థగ్ లైఫ్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కర్ణాటకలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్టార్ హీరో కమల్ హాసన్ చేసిన కామెంట్స్ కన్నడ నాట ఎంత పెద్ద దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమిళం నుంచి కన్నడ పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంతో దీనిపై రాజకీయ నేతలు, నెటిజన్లు, ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు, కన్నడ ప్రజలు కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. భాష చరిత్ర గురించి ఎంతో మంది చరిత్రకారులు తనకు చెప్పారని , తాను చేసిన వ్యాఖ్యలలో మరో ఉద్దేశం లేదంటూ కమల్ వ్యాఖ్యానించారు.ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్ లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించింది. దాంతో కమల్ హాసన్ తాజాగా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల



చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా పిటిషన్ దాఖలు చేశారు . అయితే కమల్ మాట్లాడుతున్నప్పుడు శివరాజ్ కుమార్ చప్పట్లు కొడుతున్నట్టుగా కొన్ని వీడియోలలో కనిపించగా, ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయికమల్ చేసిన తప్పుడు కామెంట్స్‌ని శివరాజ్ ప్రోత్సహిస్తున్నారని కొందరు నెటిజన్లు మండిపడడంతో దానిపై శివరాజ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. ప్రతి భాషకూ గౌరవం ఉంటుంది. నా మాతృభాష కన్నడ. దానికి నా జీవితం కూడా అంకితం చేయడానికి సిద్ధం. ఇది నేను ఎన్నోసార్లు చెప్పాను. కమల్ హాసన్ గురించి మాట్లాడే హక్కు నాకు లేదు. ఆయన నా ఫేవరెట్ స్టార్. ఆయన సీనియర్, నేను అభిమానిగా చూస్తాను. అయితే ఈవెంట్‌లో కమల్ హాసన్ ఆ వ్యాఖ్యలు చెసినప్పుడు నేను క్లాప్స్ కొట్టలేదు. వేరే ఎవరో మాట్లాడుతున్న సమయంలో నేనే క్లాప్ చేశాను. కానీ ఎడిటింగ్‌లో ఆ దృశ్యం తప్పుగా చూపించారు. అప్పుడు ఏం జరుగుతుందో కూడా నాకు అర్థం కాలేదని అన్నారు. కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాలని తాను చెప్పకూడదని శివరాజ్ కుమార్ అన్నారు.

## రాజేంద్రప్రసాద్ తనని బూతుపదంతో తిట్టడంపై స్పందించిన ఆలీ


ప్రముఖ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఓ కార్యక్రమంలో కమెడియన్ అలీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఎంత వివాదాస్పదం అయ్యాయో మనం చూశాం. పదే పదే ఆయన సభా మర్యాద మరిచి అలా మాట్లాడుతుండడంపై కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై తాజాగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. నేను చేసిన కొన్ని వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని, తాను ఎప్పుడూ సరదాగా ఉండే వ్యక్తినని స్పష్టం చేశారు. నేను మాట్లాడిన మాటలని తప్పుగా అర్థం చేసుకోవడం మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది.వాటిని తప్పుగా అర్థం చేసుకోకుంటే అది మీ ఖర్మ. నేనైతే ఇలానే ఎప్పుడూ సరదాగానే ఉంటాను. మీడియాను నా కుటుంబంగా భావిస్తాను. నన్ను మీరంతా అన్నయ్య అని పిలవడం నా అదృష్టం అంటూ రాజేంద్రప్రసాద్ వివరణ



ఇచ్చారు . మనం నటించే సినిమాల్లో మనం కనిపించకూడదు, పాత్రలే కనిపించాలి. నాతో పనిచేసిన నటీనటులంతా నాతో సరదాగానే ఉంటారు. అందులో తప్పేం లేదు అని ఆయన వివరించారు. అయితే ఈ వివాదంపై తాజాగా అలీ స్పందించారు.రాజేంద్రప్రసాద్ బూతులపై నెలకొన్న వివాదంలో ఆలీ స్పందిస్తూ.. ఆయన కావాలని అలా మాట్లాడలేదని, అనుకోకుండా మాట తూలిందని తెలిపారు. ఆయన కుమార్తె మరణంతో కొంత బాధలో ఉన్నారని అన్నారు. ఎస్?వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈవెంట్ లో అనుకోకుండా రాజేంద్రప్రసాద్ కి మాట తూలింది. సరదాగా అన్న మాటలను మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు. ఆయన మంచి ఆర్టిస్ట్. పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. ఇటీవల కాలంలో ఆయన కూతురు పోయింది. అమ్మలాంటి బిడ్డ చనిపోవడంతో అలా అయిపోయారు. ఆయన కావాలని చెప్పి ంది కాదు. ఆయన పెద్దాయన. ప్లీజ్.. ఎవరూ దీన్ని పెద్దది చేయకండి అంటూ ఆలీ వీడియో ద్వారా తెలియజేశారు. రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి గతేడాది (2024 అక్టోబర్ 5న) మరణించిన విషయం తెలిసిందే

## హేటర్స్‌కి అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన ధనుష్..
# మీరు ఎంత నెగెటివ్ అయిన చేసుకోండి

%కోలీవుడ్ హీరో ధనుష్ ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ స్టేటస్ చేరుకున్నారు. కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులూ ఆయన ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల కుబేర అనే చిత్రం తెరకెక్కించగా, ఇందులో నాగార్జున, రష్మిక కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని జూన్ 20న రిలీజ్ కానున్న నేపథ్యంలో చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్ మాట్లాడిన మాటలు, కొందరికి ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలానే శేఖర్ కమ్ముల ఇచ్చిన స్పీచ్, నాగార్జున మాటలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలో ధనుష్ తన రాబోయే సినిమాలపై వస్తోన్న నెగిటివ్ ప్రచారాన్ని గట్టిగానే ఖండించారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తన రాబోయే సినిమాలల గురించి నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని చేసినా తనను ఏం చేయలేరని.. తన అభిమానులు తనపై వచ్చిన నెగిటివ్ ప్రచారాన్ని హ్యాండిల్ చేయగలరంటూ ధనుష్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన సినిమా విడుదలకు నెల



రోజులు ఉండగానే నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని, అయిన ఏం చేయలేరని ధనుష్ అన్నారు. మీరు నాపై ఎంత నెగిటివ్ ప్రచారం చేసిన నా సినిమా విడుదల ఆపలేరు.నా అభిమానులు నాతోనే ఉంటున్నారు. నా గురించి నెగిటివ్ ప్రచారాన్ని చేసేవారు దయచేసి పక్కకు వెళ్లి ఆడుకోండి.మాకు ఇలాంటి సర్కస్ లు వద్దు. ఇక్కడ నా అభిమానులు మాత్రమే కాదు.. నా సహచరులు కూడా ఉన్నారు. వారందరు కూడా 23 ఏళ్లుగా నాతోనే ఉన్నారు. నా గురించి నెగిటివ్ రూమర్స్ ప్రచారం చేసి నన్ను అడ్డుకుంటామని మీరు అనుకుంటే దానికి మించిన మూర?త్వం ఇంకొకటి ఉండదు. గతంలో నేను చాలా ఇబ్బందులు పడి ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమా తప్పక సూపర్ హిట్ అవుతుందని ధనుష్ అన్నారు. కుబేర చిత్రంపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. భారీ అంచనాల మధ్య రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. అమిగోస్ క్రియేషన్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## హీరోయిన్లు అవకాశాలకు తగ్గట్లు మారాలి..!
# విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు.సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఓ చిత్రంలో నటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కెరీర్ పరంగా బిజీగా ఉండే విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి



తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది.అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారనినిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ .. ఫేడ వుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటును విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com